# జనవాహిని





## ఉత్తమ నటిగా శ్రీలీల


ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -12 ఆదివారం 17-9-2023 పేజీలు -4. వెల రూ.2/-


## కృష్ణా జలాల్లో వాటా తేల్చమంటే మోదీకి చేతకావటం లేదు




కొల్లాపూర్:జనవాహిని

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చమంటే ప్రధాని మోదీకి చేతకావటం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దుయ్యబట్టారు. విశ్వగురు అనే చెప్పుకొనే మోదీ..9 ఏళ్లుగా మన నీళ్ల వాటా తేల్చడం లేదని విమర్శించారు.

10 ఏళ్లుగా కృష్ణా ట్రిబ్యునల్‌కు ఎందుకు ప్రతిపాదనలు పంపటం లేదని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సీఎం కేసీఆర్ ఇవాళ ప్రారంభించారు. నార్లాపూర్ వద్ద తొలి పంపు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. భాజపా నేతలను పాలమూరు జిల్లా ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

## దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి తెలంగాణలోనే సంక్షేమాల రాష్ట్రంగా తెలంగాణ

### సంక్షేమ ఫలాలలో అన్ని వర్గాల్లో పండుగ వాతావరణం : హరీశ్‌రావు



హైదరాబాద్,సెప్టెంబర్16 **జనవాహిని**నిన్న ఒక్కరోజే 9 మెడికల్ కాలేజీ లు ప్రారంభించుకున్నామని, నేడు పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టును సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్నారని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండా, ఒక రూపా యి అప్పు లేకుండా బీసీ బంధు కింద లబ్ధిదారులకు నేరుగా రూ.లక్ష ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కర్ణాట కలో ముస్లిం మైనార్టీలు 90 లక్షల మంది ఉన్నారని, మహారాష్ట్రలో 1.5 కోట్లు, పశ్చిమ బెంగాల్‌లో 2.55 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌లో 4 కోట్ల మంది ముస్లిం మైనార్టీలు ఉన్నారని వెల్లడించారు. ఈ రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీల కోసం రూ.2 వేల కోట్లకు మించి బడ్జెట్ కేటాయించలేదని విమర్శించారు. అదే తెలంగాణలో 50 లక్షల మంది ముస్లింలు ఉంటే.. రూ.2 వేల కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందన్నారు. అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ఎంత కట్టుబడి ఉన్నారనేది ఆలోచించాలని సూచించారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి హరీశ్ అన్నారు.

## నంద్యాలలో అరెస్ట్ చేస్తే విజయవాడకు ఎందుకు

- బాబుకు రిమాండ్ విధించడం కూడా తప్పు
- చంద్రబాబు పారిపెయే వ్యక్తి కాదే
- జగన్ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ చేశారు
- మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి వ్యాఖ్య



కడప,సెప్టెంబర్16 **జనవాహిని**

టీడీపీ అధినేత చంద్రబాబుద లేని కేసులు సృష్టించి అక్రమ అరెస్టు చేయడం దారుణమని.. రిమాండ్ విధించడం అనేది కూడా తప్పు అని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి వ్యాఖ్యలు చేశారు. జగన్ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ చేశారని ఆరోపిం చారు. నంద్యాలలో అరెస్టు చేసి అక్కడ కోర్టులో హాజరు పెట్టకుండా విజయవా డకి ఎందుకు తీసుకువ చ్చారని ప్రశ్నిం చారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయా న్ని న్యాయవ్యవస్థ పున:పరిశీలించాలని డీఎల్ రవీంద్రారెడ్డి కోరారు. శనివారం మీడియాతో మాట్లా డు తూ.. న్యాయ వ్యవస్థను విమర్శించకూడదని ఎక్కడా లేదన్నారు. 28 పేజీల రిమాండ్ రిపోర్టులో ఎక్కడా చంద్రబాబు తప్పు చేసినట్లు లేదన్నారు. నిజాలను వెలికి తీయడానికి రిమాండ్ ఎందుకు విధిం చారని ప్రశ్నించారు.

న్యాయ వ్యవస్థలో ఇలాం టి జడ్జి ఎవరూ ఉండరని అనుకుం టున్నానని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి, 73 ఏళ్ల వ్యక్తి విదేశాలకు పారిపోతారా అని ప్రశ్నిం చారు. చంద్ర బాబు ఎప్పుడు పిలిచినా కోర్టుకు హాజరై సహరించే వ్యక్తి అని చెప్పుకొ చ్చారు. మాజీ మంత్రి డీఎల్ రవీం ద్రారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## భారత్-కెనడా వాణిజ్య చర్చలకు బ్రేక్



ఒట్టావా: **జనవాహిని**భారత్- కెనడా మధ్య దౌత్య సంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఢిల్లీలో ఇటీవల జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశం అనంతరం ఇరు దేశాల సంబంధాలు మరింత తీవ్రతరమ య్యాయి. ఫలితంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలకు బ్రేక్ పడింది. ఇప్పటికే జీ20 సదస్సుకు కొద్ది రోజుల ముందు భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కెనడా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అక్టోబర్‌లో ఆ చర్చలను తిరిగి ప్రారంభిచాల్సి ఉండగా తాజాగా మరోసారి ఇవి వాయిదా పడ్డాయి. భారత్‌తో జరగాల్సిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలను వాయిదా వేస్తున్నట్లు కెనడా వెల్లడించింది. భారత్‌తో అక్టోబరులో జరగాల్సిన వాణిజ్య మిషన్‌ను వాయిదా వేయాలని ఆదేశ వాణిజ్యశాఖ మంత్రి మేరీ ఎన్జీ నిర్ణయించారని సదరుశాఖ అధికార ప్రతినిధి శాంతి కోసెంటినో తెలిపారు. అయితే వాయిదా వేయడానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం కేసీఆర్



నార్లాపూర్: **జనవాహిని** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును శనివారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. నార్లాపూర్ వద్ద తొలి పంపు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు.

డెలివరి సిస్టర్న్ వద్ద సీఎం, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణా జలాలు నింపిన కలశాలకు వేదపండితులు పూజలు చేశారు. కలశాలను పలుగ్రామాల సర్పంచ్‌లకు అధికారులు అందజేయనున్నారు. కృష్ణా జలాలతో పలు గ్రామాల్లో దేవుళ్లకు ప్రజాప్రతినిధులు పూజలు చేయనున్నారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## స్కిల్ డెవలప్‌మెంటులో అడ్డంగా దొరికిన దొంగ

- ఏళ్లుగా చంద్రబాబు రాష్ట్రాన్ని దోచుకుని తిన్నాడు
- ఇన్నాళ్లూ తప్పించుకున్నా ఇప్పుడు తప్పించుకోలేక పోయాడు
- చంద్రబాబు అరెస్ట్‌ని తట్టుకోలేకపోతున్న గజదొంగల ముఠా
- ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ప్రశ్నించడం లేదు
- చట్టం ఎవరికైనా ఒకటే అని తేల్చి చెప్పిన సిఎం జగన్
- నిడదవోలు సభలో బాబు అరెస్ట్‌పై జగన్ స్పందన



నిడదవోలు,సెప్టెంబర్16**జనవాహిని**

స్కిల్ డెవలప్‌మెంటులో అడ్డంఆ దొరికిన దొంగ చంద్రబాబు అని సిఎం జగన్ అన్నారు. ఇన్నాళ్లూ తప్పించుకున్నా ఇప్పుడు మాత్రం తప్పించుకోలేక పోయా రని అన్నారు.చంద్రబాబు అరెస్ట్‌ని గజదొంగల ముఠా తట్టుకోలేకపోతోంది, ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ప్రశ్నించడని సీఎం జగన్ పవన్ కళ్యాణ్‌పై మండిపడ్డారు. ఏళ్లుగా చంద్రబాబు రాష్ట్రాన్ని దోచుకుని తిన్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. నిడదవోలులో వైఎస్ఆర్ కాపునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు అరెస్ట్ తరవాత తొలిసారి ఇలా స్పందించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ లో ఆయన సాక్ష్యాలతో సహా దొరికిపోయారని, అందుకే అరెస్ట్ అయ్యారని అన్నారు. చట్టం ఎవరికైనా ఒకటే అని తేల్చి చెప్పారు.

కొందరు దొంతగల ముఠా సభ్యులు చంద్రబాబు అరెస్ట్‌ని జీర్ణించు కోలేక పోతున్నారని మండి పడ్డారు. గతంలో చంద్రబాబు ఆడియో, వీడియో టేపులతో అడ్డంగా దొరికిపో యారని అన్నారు. చట్టం అందరికీ ఒకటే అని చెప్పిన వాళ్లు ఇప్పటి వరకూ ఎవరూ లేరని, అలా చెప్పడం వల్లే చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. తానేం తప్పు చేయలేదని చంద్రబాబు కప్పిపుచ్చు కుంటున్నారని అన్నారు. సాక్ష్యాలు ఆధారాలు చూసిన తరవాతే కోర్టు రిమాండ్‌కి పంపిందని స్పష్టం చేశారు. ఒత్తిడి చేసి మరీ సంతకాలు పెట్టించి స్కామ్ చేశారని విమర్శించారు.

ఈ స్కామ్ కథంతా చంద్రబాబే నడిపారని, ఆయనను కాకుం డా మరింకెవరని అరెస్ట్ చేస్తారని ప్రశ్నిం చారు.సాధారణ వ్యక్తి అవినీతికి పాల్పడితే ఎలాంటి శిక్ష పడుతుందో. ..చంద్రబాబు లాంటి వ్యక్తికీ అలాంటి శిక్షే పడుతుందని తేల్చి చెప్పారు.




## అజేయ కల్లం తీరుపై సీబీఐ అసహనం




## చంద్రబాబు భద్రతపై ప్రజల్లో భయాందోళన

అక్రమ కేసుల విషయంలో కన్ఫ్యూజన్‌లో అధికారులు,
చంద్రబాబుపై బురద జల్లి దుర్మార్గంగా జైల్లో పెట్టాం




## వైఎస్సార్ కాపు నేస్తంతో సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

- జిల్లాలో నాల్గొవ విడత -
15,424మందికి రూ23.14 కోట్ల లబ్ది
ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ -
మల్లాదివిష్ణువర్ధన్.

# అజేయ కల్లం తీరుపై సీబీఐ అసహనం

అమరావతి,సెప్టెంబర్16 వివేకా హత్య కేసులో సీఎం జగన్ ప్రధాన సలహాదారు అజేయకల్లం.. సీబీఐ ప్రతిష్టను, ప్రాసిక్యూషన్?ను దెబ్బతీసే దురుద్దేశంతో ప్రవర్తిస్తున్నారని సీబీఐ మండిపడింది. సీబీఐ తన వాంగ్మూలాన్ని వక్రీకరించిందన్న అజేయకల్లం పిటిషన్?పై హైకోర్టులో కౌంటరు దాఖలు చేసిన దర్యాప్తు సంస్థ.. విచారణను ఆడియో రికార్డింగు చేసినట్లు వెల్లడించింది. కేసులో మరికొందరిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్న అజేయకల్లం ఆరోపణలు ప్రేరేపితంగా సీబీఐ అభివర్ణించింది. అజేయకల్లం ప్రభావితమయ్యారన్న సీబీఐ.. ట్రయల్ సమయంలో క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సిన అవసరం ఉందని, ఆ పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించింది. విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారే ఇలా వెనక్కి తగ్గితే.. నిందితుల ప్రభావమున్న ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర సాక్షుల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేసింది. వివేకా హత్య కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన సలహాదారుడు అజేయ కల్లం తీరుపట్ల సీబీఐ అసహనం వ్యక్తం చేసింది. తన వాంగ్మూలాన్ని సీబీఐ వక్రీకరించిందని.. హత్యకు సంబంధించిన సమాచారం విషయంలో జగన్?ను భారతి పైకి పిలిచినట్లు తాను చెప్పినట్లు సీబీఐ తప్పుగా నమోదు చేసిందంటూ అజేయకల్లం తెలంగాణ హైకోర్టులో వేసిన పిటిషన్?పై కౌంటరు దాఖలు చేసింది. అజేయకల్లం చెబుతున్న విషయాలను అబద్ధమని కొట్టివేసిన సీబీఐ.. విచారణ ఆడియో రికార్డింగు చేసినట్లు వెల్లడించింది. కౌంటరుతో అజేయ కల్లం విచారణ ఆడియో రికార్డింగులను సీల్డు కవర్?లో హైకోర్టుకు సీబీఐ సమర్పించింది. అజేయకల్లం పిటిషన్ విచారణార్హమే కాదని కౌంటరులో సీబీఐ పేర్కొంది. అజేయకల్లం ఐఏఎస్?గా రిటైరయినప్పటి నుంచి ఇప్పటి వరకూ వాంగ్మూలం నమోదు చేసినప్పుడు కూడా సీఎం జగన్ ప్రధాన సలహాదారుడేనని సీబీఐ ప్రస్తావించింది. ఏపీ ప్రభుత్వంతో తన అనుబంధాన్ని పిటిషన్?లో అజేయ కల్లమే ఒప్పుకున్నారని తెలిపింది. అజేయ కల్లం ప్రభావితమైనట్లు స్పష్టంగా కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేసిన సీబీఐ.. పిటిషన్?లో పేర్కొన్నఅంశాలను తర్వాత వచ్చిన ఆలోచనలేనని వ్యాఖ్యానించింది. తర్వాత వచ్చిన ఆలోచనలతో అజేయ కల్లం వాంగ్మూలం వెనక్కి తీసుకుంటున్నారని పేర్కొంది. తన వాంగ్మూలంతో కొందరిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్న అజేయకల్లం ఆరోపణలు ప్రేరేపితం, కల్పితమని సీబీఐ మండిపడింది. వివేకా హత్యలో అమాయకులను ఇరికించేందుకు ఎన్నడూ ప్రయత్నించలేదని స్పష్టం చేసింది. ముగిసిందని.. ఛార్జిషీట్లు వేసినట్లు వెల్లడించింది. వివేకా హత్య కేసులో దర్యాప్తును స్వేచ్ఛగా, పారదర్శకంగా చేసినట్లు పేర్కొన్న సీబీఐ.. అజేయకల్లం తో పాటు పలువురు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు వివరించింది. వివేకా హత్య కేసులో అజేయకల్లంను సాక్షిగా విచారణ జరిపినట్లు సీబీఐ తెలిపింది. అజేయకల్లం అంగీకారంతోనే ఆయన ఇంట్లోనే ఏప్రిల్ 24న సీఆర్ పీసీ వాంగ్మూలం నమోదు చేసినట్లు పేర్కొంది. చట్టప్రకారమే వాంగ్మూలం నమోదు చేసి అజేయకల్లంకు చదివి వివరించామని తెలిపింది. అజేయకల్లం చెప్పిన ప్రతీ అక్షరాన్నీ నమోదు చేశామని వాంగ్మూలంలో అవసరమైన చోట్ల ఆయనే కొన్ని సవరణలు కూడా చేయమన్నారని సీబీఐ వివరించింది. వాంగ్మూలంలో వాస్తవాలు నమోదు చేసినట్లు అజేయకల్లం సంతృప్తి చెందారని తెలిపింది. ఐఏఎస్ అధికారిగా రిటైరైన అజేయకల్లంకు సీఆర్ పీసీ 161 వాంగ్మూలం ఉద్దేశమేంటో తెలుసునని సీబీఐ ప్రస్తావించింది. దర్యాప్తు అధికారిపై అజేయకల్లం ఆరోపణలు అబద్ధమని సీబీఐ ఖండించింది. కేసు ప్రాసిక్యూషన్?ను, సీబీఐ ప్రతిష్టను దెబ్బతీసే దురుద్దేశంతో అజేయకల్లం ఈ పిటిషన్ వేశారని ఆరోపించింది. ఇతర సాక్షుల్లో అనుమానాలు రేకెత్తించేలా అజేయకల్లం ప్రయత్నిస్తున్నారని పేర్కొంది. మాజీ సీనియర్ బ్యూరోకాట్?గా దర్యాప్తు, న్యాయ వ్యవస్థపై విశ్వాసాన్ని చూపాల్సిన అజేయకల్లం.. నేర న్యాయ విచారణ ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని సీబీఐ ఆక్షేపించింది.

మాజీ సీనియర్ బ్యూరోకాటైన అజేయకల్లం నుంచి ఇలాంటి ఆరోపణలు ఊహించలేదని సీబీఐ వ్యాఖ్యానించింది. ట్రయల్ సమయంలో కోర్టులో అజేయకల్లం ఏం చెప్పాలనుకుంటే అది చెప్పొచ్చు కానీ ఇలాంటి ఆరోపణలతో పిటిషన్ వేసేందుకు ఇది తగిన సమయం కాదని కౌంటరులో సీబీఐ పేర్కొంది. ట్రయల్ సమయంలో అజేయకల్లంను క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ధిక్కార ధోరణికి తగిన పరిణామాలకు అజయకల్లం బాధ్యత వహించాల్సి ఉంటుందని సీబీఐ హెచ్చరించింది. తన వాంగ్మూలాన్ని కోర్టు రికార్డుల నుంచి తొలగించాలని అజేయకల్లం కోరడం ప్రాసిక్యూషన్?ను పక్కదారి పట్టించడమేనని సీబీఐ పేర్కొంది. విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారే వెనక్కి తగ్గితే.. నిందితుల తీవ్ర ప్రభామున్న ప్రాంతాల్లో నివసిస్తున్న సాధారణ సాక్షుల పరిస్థితి ఏమిటని సీబీఐ ఆందోళన వ్యక్తం చేసింది. ట్రయల్ ప్రారంభం కాకముందే రాజ్యాంగ కోర్టులైన సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో సాక్షులు వెనక్కి తగ్గితే క్రిమినల్ జస్టిస్ సిస్టం అపహాస్యమవుతుందని సీబీఐ పేర్కొంది. అజేయకల్లం పిటిషన్ ను కొట్టివేయాలని హైకోర్టును

# విద్యార్థులకు అందుబాటులోకి టీఎస్ఆర్టీసీ నర్సింగ్ కళాశాల నూతన భవనం

తార్నాక,సెప్టెంబర్16 అత్యాధునిక హంగులతో నిర్మించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నర్సింగ్ కళాశాల నూతన భవనం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది. రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ.10 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్థుల భవన సముదాయాన్ని సంస్థ నిర్మించింది. హైదరాబాద్ తార్నాక ఆస్పత్రి ప్రాంగణంలో శనివారం నర్సింగ్ కళాశాల నూతన భవనాన్ని సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. అ

నంతరం తరగతి గదులు, ల్యాబొరేటరీలను పరిశీలించారు. నూతన భవనంలో విద్యార్థులకు కల్పిస్తోన్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ మాట్లాడుతూ.. సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తార్నాక టీఎస్ఆర్టీసీ ఆస్పత్రికి అనుసంధానంగా 2021-22 విద్యా సంవత్సరం నుంచి నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నర్సింగ్ కోర్సులు పూర్తి చేసిన వారికి వైద్య రంగంలో మంచి భవిష్యత్ ఉందని, విద్యార్థులందరూ టీఎస్ఆర్టీసీ అందిస్తోన్న నర్సింగ్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఆస్పత్రుల్లో నర్సులు కుటుంబ సభ్యుల్లాగా రోగులను పరిగణించి.. అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. చికిత్స సమయంలో రోగులకు తల్లికంటే ఎక్కువగా సేవలు అందిస్తూ ఎందరో ప్రాణాలను నిలబెడుతున్న నర్సుల సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు.

తనతో పాటు సజ్జనార్ పట్టుదల, వ్యూహాత్మక నిర్ణయాలతో సంస్థ పురోభివృద్ధి సాధ్యం అవుతోందని, తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయం నాటికి ఇప్పటికి సంస్థలో గణనీయంగా నష్టాలు తగ్గుముఖం పట్టాయని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద మనసుతో సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. నర్సింగ్ కోర్సుకు మంచి డిమాండ్ ఉన్నది.. కోర్సు పూర్తి చేసిన నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలోనూ అవకాశాలు మెండుగా లభిస్తున్నాయి.. అందుకే, కష్టపడి చదివి విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. గత కొన్నేళ్ల క్రితం నర్సింగ్ కళాశాలను పెట్టాలని ఆలోచించిన విషయాన్ని గుర్తు చేస్తూ నేడు కేవలం 12 నెలల కాలంలోనే నర్సింగ్ కళాశాల భవనం మెరుగైన సదుపాయాలతో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిందన్నారు.

ఇది గోల్డెన్ ఛాన్స్ అంటూ నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకుని అటు కుటుంబ సభ్యులకు, ఇటు సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సజ్జనార్ కోరారు. అయితే, నర్సింగ్ కళాశాల భవనాన్ని రూ.10 కోట్లతో నిర్మించారు. ఈ కళాశాల 50 మంది విద్యార్థులతో 2021-22 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన

ఈ కాలేజ్ లో మేనేజ్‌మెంట్ కోటా 20 సీట్లలో ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ విద్యార్థులతో సమానంగా ఐదు సీట్లు కేటాయించడం జరుగుతోంది. నర్సింగ్ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు త్రిష, అమూల్యను ఘనంగా సన్మానించారు. త్రిషకు రూ.10 వేలు, అమూల్యకు రూ.7 వేల నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# వైఎస్సార్ కాపు నేస్తంతో సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

విజయవాడ,సెప్టెంబర్16( కాపు బలిజ, తెలగ ఒంటరి కులాల వారికి సామాజిక న్యాయం జరగాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ కాపు నేస్తం పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3,57,844 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ.2,029 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగిందని ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు నాల్గొవ విడత ద్వారా 15,424 మందికి రూ 23.14 కోట్ల లబ్ధి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ తెలిపారు.

వైయస్ఆర్ కాపు నేస్తం పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో కాపు నేస్తం లబ్దిని బటన్ నొక్కి లబ్దిదారు ఖాతాలలో జమ చేసిన కార్యక్రమాన్ని నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు వీక్షించి జిల్లాకు చెందిన లబ్దిదారులకు ఆర్థిక సహాయపు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగాలన్న దృడ సంకల్పంతో ఉన్నారన్నారు. కాపు బలిజ, తెలగ ఒంటరి కులాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు ఆర్థిక సహాయం అందించి వారిని సమాజంలో ఉన్నత స్థానంలో చూడాలన్న లక్ష్యంతో వైయస్ఆర్ కాపు నేస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి నాలుగు విడతలగా క్రమం తప్పకుండా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని, సంవత్సరానికి వెయ్యి కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో ఐదు వేల కోట్లు కేటాయిస్తామన్న హామిని తుంగ లో తొక్కి కేవలం 1,340 కోట్లు మాత్రమే కేటాయించి కాపుల సంక్షేమం పట్ల చిన్న చూపు చూసిందన్నారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన్నప్పటి నుండి ఈ 52 నెలల కాలంలో కాపుల సంక్షేమానికి వివిధ పథకాల ద్వారా 39.247 కోట్లు లబ్ది చేకూర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను ప్రజలు గమనించాలని ఆయన అన్నారు.

మాజీ మంత్రివర్యులు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాపు సామాజిక వర్గంలో నిరుపేదలైన అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో వైఎస్సార్ కాపు నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తొలి విడతలో 12,892 మంది లబ్దిదారులకు 19.33 కోట్ల రూపాయలు, రెండవ విడత 13,798 మందికి 20.70 కోట్ల రూపాయలు, మూడవ విడతలో 14,641 మందికి 21.96 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. నాల్గొవ విడతలో నేడు 15,424 మందికి 23.14 కోట్ల రూపాయలను లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎఆస్సర్ కాపు నేస్తం పథకంతో పాటు వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ బీమా వంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు జగనన్న కాలనీలలో గృహాల మంజూరు, రాజధాని ప్రాంతమైన ఆర్-5 జోన్‌లో ఇళ్ళ స్థలాల మంజూరు, వంటి అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శమైన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు.

కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, డిప్యూటి మేయర్లు ఆవుతు శ్రీ శైలజారెడ్డి, బెల్లం దుర్గ, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు గౌస్ మోహిద్దీన్, బట్రాజ్ కార్పోరేషన్ చైర్మన్ కె. గీతాంజలిదేవి, బిసి కార్పొరేషన్ ఏఇ కె. రాజేంద్రబాబు, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజిత సంపత్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పగ,ప్రతీకార పాలనలో జగన్

## చంద్రబాబు అరెస్ట్ దారుణం



విజయవాడ,సెప్టెంబర్16 చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పశ్చిమ నియోజకవర్గంలో బుద్దా వెంకన్న కార్యాలయంలో బీసీ నాయకులు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడారు. 'బీసీలను అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చేసిన నాయకులు ఎన్టీఆర్ ,చంద్రబాబు మాత్రమేనని అన్నారు. జగన్మోహన్ రెడ్డి బీసీలను నాశనం చేశారు. కార్పొరేషన్‌లు పెట్టి నిధులు ఇవ్వని సీఎం జగన్మోహన్ రెడ్డి. మంత్రి రోజా సిగ్గు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడమే జగన్ లక్ష్యమని చెబుతుంది. పగలు, ప్రతీకారాలతో పాలన చేస్తే రాష్ట్రం నాశనం అవుతుంది. చంద్రబాబు అరెస్టును జాతీయ నాయకులు, జాతీయ మీడియా ఖండించిందన్నరు. భువనేశ్వరికి ములాఖాత్‌కు కూడా అనుమతి ఇవ్వడం లేదు. 74 ఏళ్ల వ్యక్తిని కక్ష కట్టి సాధించడం దుర్మార్గం. మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా రోడ్ల పైకి వచ్చి పోరాటాలు చేస్తున్నారు. జగన్‌పై ఈడీ కేసులు పెట్టి 43 వేల కోట్లు సీజ్ చేశారు. కార్పొరేషన్‌లు ద్వారా జరిగే విధానాలకు అధికారులు బాధ్యులు. కానీ నియంత పాలనతో చంద్రబాబునే కాదు ప్రజలను సాధిస్తున్నారు. వైసీపీ నాయకులు నీతుల గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

# తండ్రి శవంతో రాజకీయం చేసిన వ్యక్తి

## - టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్

విశాఖపట్నం,సెప్టెంబర్16 దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శవాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసిన వ్యక్తి సీఎం జగన్ అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..

చంద్రబాబు క్రిస్టియన్ల, ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశారు.సీఎం జగన్ ఒక సైతాన్.ప్రజలు ఓటు వేసేముందు ఆ వ్యక్తి చరిత్రను చూసి ఓటు వేయాలి. జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగన్... తన తల్లి, చెల్లిని దూరం పెట్టారని..

జగన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మవద్దని నజీర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో సైకో జగన్ పాలన అంతం కావాలని శనివారం నాడు యాగం చేపట్టామని తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతల పోరాటానికి దైవ అనుగ్రహం తొడవ్వాలని పార్టీ కార్యాలయంలో హోమం నిర్వహించా మన్నారు. జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు దేవాలయాల్లో, మసీదులల్లో, చర్చిలల్లో చంద్రబాబు క్షేమంగా తిరిగి రావాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసు నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పల్లా శ్రీనివాసరావు చెప్పారు.

# ఎన్టీఆర్‌పై చెప్పులు విసిందీ ప్రజలకోసమేనా

## - భువనేశ్వరికి పోసాని సూటి ప్రశ్న



హైదరాబాద్,సెప్టెంబర్16 స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు నాయుడు.. జైల్లో కూడా ప్రజల కోసమే ఆలోచిస్తారని ఆయన భార్య నారా భువనేశ్వరి సానుభూతి రాజకీయం చేయడంపై ఏపీఎఫ్‌డీసీ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి మండిపడ్డారు. శనివారం)మీడియాతో మాట్లాడిన పోసాని.. ' చంద్రబాబు జైల్లో సైతం ప్రజల కోసమే ఆలోచిస్తున్నాడని అనటం దుర్మార్గం. ఆనాడు మీ నాన్న ఎన్టీఆర్‌ను చెప్పులతో కొట్టించింది కూడా ప్రజల కోసమేనా?, మీనాన్నని వెన్నుపోటు పొడిచింది ప్రజలకోసమేనా' అని ప్రశ్నించారు పోసాని. ఎన్టీఆర్ పదవిని చంద్రబాబు అక్రమంగా లాక్కున్నారు., ఎన్టీఆర్‌పై చెప్పులతో దాడి చేయించింది కూడా చంద్రబాబే. ఈ విషయాలు నారా భువనేశ్వరికి గుర్తులేవా? అని నిలదీశారు. ఇదిలా ఉంచితే, రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో కుట్రలు అంటూ ఈనాడు రామోజీరావు కథనాలు రాస్తుండటంపై సైతం పోసాని ధ్వజమెత్తారు. రామోజీరావు రాజకీయ వ్యభిచారం చేస్తున్నారంటూ విమర్శించారు. జైలు సూపరెంటింటెండ్ రాహుల్ భార్య అనారోగ్యం మృతి చెందితే రామోజీరావు పిచ్చి రాతలు రాయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.'ఓ మహిళ చనిపోతే రామోజీ పిచ్చి రాతలు రాశారు. రామోజీ చనిపోతే ఆయన కుటుంబ సభ్యులు వెళ్లరా?, రాజమండ్రి జైలర్‌పై ఈనాడు తప్పుడు కథనాలు రాసింది. తన భార్య అనారోగ్యం కారణంగా రాహుల్ లీవ్ పెట్టారు. అందుకే వేరే అధికారికి ఆ బాధ్యతలు అప్పగించారు' అని పోసాని స్పష్టం చేశారు.

# తప్పడు కేసులకు భయపడేది లేదు

## - మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



కర్నూలు,సెప్టెంబర్16 కర్నూలు: వైసీపీ బెదిరింపులు, తప్పుడు కేసులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వ్యాఖ్యా నించారు. శనివారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలను భయపెట్టాలని చూస్తే భయపడం. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్(అఠజీనిటసజీశిజీశిబీ ÷ఖత్తి÷ ఆల్గ÷నూపునిబి) పేరుతో రూ.3 వేల కోట్లు దోచేశారంటూ వైసీపీ(÷ూఇూ) తప్పుడు ప్రచారం చేస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కింద సిమెన్స్ కంపెనీ నుంచి ఎక్స్‌లెన్స్ అవార్డు వస్తే..సీఎం జగన్ ఎలా తీసుకున్నాడని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని బుడ్డా రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు.

# చంద్రబాబు భద్రతపై ప్రజల్లో భయాందోళన

బాపట్ల,సెప్టెంబర్16 టీడీపీ అధినేత చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల విషయంలో అధికారులు, నాయకులు కన్ఫ్యూజన్‌లో ఉన్నారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు భద్రతకు ప్రజలందరూ భయాందోళనలో ఉన్నారన్నారు. చంద్రబాబుపై బురద జల్లి దుర్మార్గంగా జైల్లో పెట్టారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన కేసులో జైల్లోకి వెళ్ళిన వాళ్ళు కూడా బయట బైయిల్‌పై తిరుగుతున్నారన్నారు.

చంద్రబాబుపై పెట్టిన కేసులు అక్రమంగా పెట్టరని దేశ ప్రజలు మాట్లాడుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. నాలుగు దశాబ్దాలుగా మచ్చలేని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్టాలకు దేశాలకు అతీతంగా నిరసనలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నిరసన సెగ కేసీఆర్‌కు కూడా అర్థం అయ్యిందని తెలిపారు. అందుకే ముందస్తు చర్యలుగా బీఆర్ఎస్ మంత్రులు ఖండిస్తున్న పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ దేశానికి చుట్టుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ఎవరు స్పందించరో వాళ్ళ కిందకు నీళ్లు వచ్చే పరిస్థితి ఉందని పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

# అస్వస్థకు గురైన బాలికలకు మెరుగైన చికిత్స అందించాలి..

## ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఘటనపై వై.శ్రీధర్ ఆగ్రహం

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 16)ఆశ్రమ పాఠశాలలో అస్వస్థకు గురైన బాలికలకు మెరుగైన చికిత్స అందించాలని...ఆ బాలికలను అవసరమైతే హైదరాబాద్ తరలించి నాణ్యమైన వైద్యం అందించాలని బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారు. కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ.. .వరుసగా గురుకులాల్లో ఇలాంటి ఘటనలు ఈ రెండు నెలల్లో చాలా జరిగాయని గుర్తు చేశారు.ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తతం చేశారు. ఫుడ్ పాయిజన్‌తో వరుసగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తోందని వై.శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో కనీస వసతులు కూడా లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆరోపించారు.సీఎం కేసీఆర్...దేశ రాజకీయాల సంగతి పక్కన పెట్టీ..గురుకులాల్లో విద్యార్థులు పడుతున్న అవస్థలపై దృష్టిపెట్టాలని వై.శ్రీధర్ సూచించారు.ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. గురుకులాల్లో కనీస వసతులు లేకపోవడం పై సీఎం కేసీఆర్ దృష్టి సారించడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో



డి.సత్యనారాయణ,బండారి బాలకృష్ణ,సందీప్ ముదిరాజ్,జగన్,రాకేష్ గౌడ్,తొండుపల్లి మల్లేష్, వేణుగోపాల్,విజయ్ యాదవ్,అరుణ్ యాదవ్, సురేష్ ముదిరాజ్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

## పాలమాకుల జంగయ్య,పుస్తకాల నర్సింగ్ రావు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏఆర్ దేవరాజ్ భవన్ బుద్వేల్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ రాజేంద్రనగర్ సిపిఐ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ వనంపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షత శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలమాకుల జంగయ్య,సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ%ా%తెలంగాణ ప్రజల విముక్తి పోరాటంలో బీజేపీ పాల్గొనలేదని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులను కూడా బీజేపీ గుర్తించలేదన్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు.4,500 మంది అమరుల రక్తంతో తడిసిన తెలంగాణ నేల వెట్టి చాకిరి నుంచి మట్టి మనుషులను విముక్తి చేసిందన్నారు. రజాకర్ల అక్కుర్థాలకు వ్యతిరేకంగా ఉత్పత్తి సాధనమైన భూమిపై



దున్నేవాడికే భూమి హక్కు వేట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన మహా పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచింది అని అన్నారు.ఈ పోరాటాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తున్నారు.ఈ చరిత్రను వక్రీకరించే విధంగా కుట్రలు పన్నుతుందన్నారు. సాయుధ పోరాట యోధుల పింఛన్లను కూడా అడ్డుకుంటుంది అన్నారు.రాబోవు రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అనునిత్యం పోరాటాలకు సన్నద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య

, సిపిఐ పార్టీ నియోజకవర్గం మండలాల కార్యదర్శులు ఎంఏ రియాజ్, నర్రా గిరి, బాబురావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్, ఉపాధ్యక్షులు శంకరయ్య, పార్టీ కార్యాలయ సెక్రెటరీ సత్యం, మండల ఏఐటియుసి నాయకులు టి ఆనంద్, సాయిలు, రాజు, ఖాజా భాయ్, పాండు, పెంటయ్య, ఆర్.యాదగిరి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న కాటేదాన్ లో విశ్వకర్మ యజ్ఞమహోత్సవం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16
రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన కాటేదాన్ శాంతినగర్ లోని శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ వ్యవస్థాపకులు పులిగిళ్ల శ్రీనివాసచారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వెంకటస్వామి చారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బిజెపి సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు మదన్మోహన్ చారి తదితరులు హాజరవుతారని వివరించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా విశ్వసృష్టికర్త, శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని విజయవం తంగా చేపడుతున్నామని,యజ్ఞ మహోత్స



వాన్ని ఈ సంవత్సరం వైభవంగా జరిపించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,ఈ మహోత్సవానికి భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సాయంత్రం గాయత్రి మాత విశ్వకర్మ భగవాన్ రథోత్సవం ఊరేగింపు డివిజన్ పరిధిలో పురవీధుల గుండా అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.2013 సంవత్సరంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ప్రారంభమైందని, అప్పటినుంచి విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం ఆవరణలో శివాలయం, బ్రహ్మంగారి ఆలయం, ఆంజనేయస్వామి దేవాలయం, నాగదేవతలను ప్రతిష్టించడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులిగిల్ల జ్ఞానేశ్వర్ చారి, కాసోజు మాధవాచారి, నారోజు బ్రహ్మాచారి, రాంపల్లి రవీంద్ర చారి, మారోజు నరేంద్ర చారి, చండీశ్వర్, వైనోజు మహేష్ చారి,జగన్మోహన్ చారి, ఆంజనేయులు చారి, తదితరులు పాల్గొన్నారు

# కనుల పండువగా మహిళా కలశయాత్ర

### కలశ యాత్రకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆహ్వానించిన ప్రతినిధులు





రాజేంద్రనగర్, సెప్టెంబర్ 1
రాందేవ్ బాబా రూపం దాల్చిన గ్రూపుతో కార్యక్రమం,మహిళా కలశ యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.రాందేవ్ బాబాదేవాలయ కమిటీ,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు.ఈనెల 20 వ తేదీ మహిళా కలశ యాత్ర మైస్విద్య భవన్ నుండి రాందేవ్ బాబా గుడి వరకు కొనసాగుతుంది.ఈనెల 21 తేదీ నుంచి 25 వరకు దేవాలయంలో మహా యజ్ఞం నిర్వహించబడుతుంది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను దేవాలయ ఈవో మోహన్ రావు చైర్మన్ శ్యాంసుందర్ గిల్డ,కమిటీ సభ్యులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ, కమల్ జాజు,ధరంచంద్ బన్సాలి,జగదీష్ అగర్వాల్, దినేష్ లు పరివేక్షించారు.

# స్కూల్ విద్యార్థులకు బస్ పాస్ లు ఇప్పించిన ఉద్యోగ సంఘం నేత పోతురాజు యాదయ్య



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో వివిధ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం నేత పోతురాజు యాదయ్య తన సొంత ఖర్చులతో బస్ పాసులను ఇప్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి జరుగుతుందని అందుకోసం విద్యార్థులకు విద్య కోసం సహకరించాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కిషన్ ఉపాధ్యాయులు వి రాజమహేందర్ రెడ్డి జి సుధాకర్, పరమేష్, ఆర్టీసీ కండక్టరలు జాన్ మొహమ్మద్, జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ విమోచన అమృత మహోత్సవ వేడుకలు

## తెలంగాణ 'విమోచన దినోత్సవం' వేడుకలకు అమిత్ షాతోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ 'విమోచన దినోత్సవం' వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతారని జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్,మైలార్ దేవులపల్లిడివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పరేడ్ గ్రౌండ్‌లో కేంద్రం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.అప్పటి హైదరాబాద్ స్టేట్ సెప్టెంబర్ 17, 1948 న ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది.విమోచన దినోత్సవాన్ని కేంద్రం తెలంగాణలో అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.నిజాం నియంతృత్వం పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిద్దామని చెప్పారు.'విమోచన దినోత్సవం' వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి బీజేపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# పారదర్శకత లేని ప్రతిపక్షనేత అరెస్ట్

ప్రతినిధి:17: సెప్టెంబర్: కడప జిల్లా ప్రొద్దుటూరులో నందమూరి యువసేవ సమితి అధ్వర్యంలోమాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గారి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ.నారా చంద్ర బాబు గారితో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు సరైన సాక్ష్యాధారాలు చూపించకుండా కేవలం అనుమానంతో ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్షనేతను అక్రమంగా అరెస్ట్ చేయడం న్యాయ సూత్రాలకు విరుద్ధం. అలాగే ప్రస్తుతం ఆయన వుంటున్న రాజమండ్రి సెంట్రల్ జైలులో ఇటీవల జరిగిన జరుగుతున్న పరిణామాల దృష్ట్యా అక్కడ ఆయనకు సరైన భద్రత లేదని కుటుంబసభ్యులు, తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయనకు ఎటువంటి ప్రమాదం జరిగినా జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు క్షేమంగా వుండాలని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక పాతమార్కెట్ నందలి శ్రీ రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయం లో ఆయన పేరుమీద పూజలు నిర్వహించిన



యీ కార్యక్రమంలో పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య,

తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.మల్లికార్జున, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు ఎస్.సురేష్ కుమార్, డా.మచ్చా నాగభూషణం(అఖండ), నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొని, మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు అక్రమ అరెస్ట్ అయినప్పటి నుండి బయటికి వచ్చేవరకూ ప్రతిరోజూ పలు ప్రార్థనా మందిరాల్లో పూజలు చేస్తున్నామని తెలియజేస్తున్నాము.

## 2024 టిడిపి విజయం ఖాయం...

### సైకో జగన్ కు జైలు ఖాయం....?



17: సెప్టెంబర్: కడప జిల్లా ప్రొద్దుటూరులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా సి.యం. సురేష్ నాయుడు నేతృత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజుచంద్రన్న కడిగిన ముత్యం అని జగమెరిగిన సత్యం. అవినీతి కేసుల్లో 16 నెలలు చిప్పకూడు తిని, బెయిల్ మీద బయట తిరుగుతున్న ఈ ముఖ్యమంత్రి 40 ఏళ్ళ నిజాయతీ గల రాజకీయనేతను దొంగ అని అంటుంటే దేశం మొత్తం నవ్వుతోంది.

2024 టీడీపీ విజయం ఖాయం!!!

సైకో జగన్ మళ్ళీ నీకు జైలు ఖాయం!!!

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు

కడప: పబ్లిక్ టాక్ ప్రతినిధి:ధి:17: సెప్టెంబర్:కడప నగరం లోని రాధ కృష్ణ నగర్ అకులవిదిలో
గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా
ˇదప, సెప్టెంబర్, 16: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లని, పేద బడుగుబాలహీన వర్గాల ప్రజల ఇంటి ముందుకే సంక్షేమ పథకాలను అందిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు.లి'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా.. 25/1 వ డివిజన్ రాధాకృష్ణ నగర్ సచివాలయం-1 లోని ఆకుల వీధి వద్ద పలు వీధులు, ప్రాంతాలలో పర్యటన. స్థానిక 25/1 వ డివిజన్ రాధాకృష్ణ నగర్, సచివాలయం-1 లోని ఆకుల వీధి వద్ద పలు వీధులు ప్రాంతాలను సందర్శించారుశనివారం స్థానిక 25/1 డివిజన్ కార్పొరేటర్ కె.సూర్య నారాయణ రావు ఆధ్వర్యంలో సచివాలయం-1 పరిధిలోని రాధాకృష్ణ నగర్, సచివాలయం-1 లోని ఆకుల వీధి వద్ద పలు వీధులు, ప్రాంతాలలో లిగడప గడపకూ మన ప్రభు ˇ్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత ఆకుల వీధి రామాలయం వద్ద నుండి రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. అలాగే 25/1 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.సూర్య నారాయణ రావు , కాలనీవాసులు లిగడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు ఘనంగా స్వాగతం పలికారు. 120 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ



పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు.లి ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ధి చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

1) మద రామాదేవి అనే మహిళ తనకు వైఎస్ ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మ ఓడి, జగనన్న ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి నగదుల ద్వారా రూ.10 లక్షల, 45 వేలు లబ్ధి చేకూరిందని ఆనందం వ్యక్తం చేసింది. ఇన్ని సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వం లో మాకు అందలేదని ఇలాంటి ముఖ్యమంత్రి కి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.లి2)ఆరవేటి కృష్ణానయ్య అనే తనకు వైఎస్ ఆర్ చేయుట, వైఎస్ ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ ఆర్ పింఛన్ కానుక, జగనన్న ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి నగదుల ద్వారా రూ. 9 లక్షల 95 వేల 588 లు లబ్ధి చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేసి మా కుటుంబం అంతా సంతోషంగా ఉన్నామని, మా చల్లని దీవెనలతో ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.లి3)పొలుదాసు సుబ్బమ్మ అనే మహిళ తనకు వైఎస్ ఆర్ కాపు నేస్తం, జగనన్న ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి నగదుల ద్వారా రూ.8 లక్షల 95 వేలు లబ్ధి చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేసి మా కుటుంబం అంతా సంతోషంగా ఉన్నామని, మా చల్లని దీవెనలతో ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.లి ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ కె. సూర్య నారాయణ రావు, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, పవర్ అల్తాఫ్, శివ కేశవ, ఆర్తీపుల్ల, జయచంద్రా రెడ్డి, పసుపులేటి మనోజ్, నాయకురాళు టి.వి. సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మరియలు, మూలే సరస్వతి, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఎస్పీ కే కే అన్బురజన్ గరికి ఘన స్వాగతం పలికిన రురల్ DSP బి వి శివారెడ్డి



అనంతపురం : 17: సెప్టెంబర్:

అనంతపురంకు చేరుకున్న నూతన ఎస్పీ శ్రీ కేకే ఎన్ అన్బురాజన్ %ఖ్రూా% గారుజిల్లా ఎస్పీగా ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టనున్న కేకే ఎన్ అన్బురాజన్ %ఖ్రూా% గారు

స్థానిక పోలీసు అతిథి గృహంలో నూతన ఎస్పీ గారికి ఈరోజు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా పోలీసు అధికారులు

సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, సి.ఐ లు జాకీర్ హుస్సేన్ , ఇందిర, నగర సి.ఐ లు విశ్వనాథ్ చౌదరి, రెడ్డెప్ప, శివరాముడు, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, ఎస్పీ సి.సి ఆంజనేయప్రసాద్, తదితరులు ఎస్పీ గారిని కలిశారు

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు పులివెందులలో నిరసన



పబ్లిక్ టాక్ జిల్లా బ్యూరోకడప జిల్లా పులివెందులలో రిలే నిరాహార దీక్ష ప్రాంగణానికి కడప పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి గారు మరియు నియోజకవర్గ పరిశీలకులు బుగ్గయ్య చౌదరి గారులినారా చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ కు నిరసనగా పులివెందుల లో బి.టెక్ రవి గారి ఆధ్వర్యంలో 3వ రోజు తొండూరు మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ పాత్రికేయుడు మృతి

.:17:సెప్టెంబర్

వైయస్సార్ కడప జిల్లా సిద్ధవటం

ఏపీ ఎస్పీ 11వ బెటాలియన్ ప్రధాన గేటు సమీపాన శనివారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో సిద్ధవటం కు చెందిన పాత్రికేయుడు దాసరి వెంకటసుబ్బయ్య వయసు 54 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందాడు చౌదరి వారి పల్లి చెందిన కత్తి చరణ్ తీవ్ర గాయాలయ్యాయి స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఆకలి వీధికి చెందిన దాసరి వెంకటసుబ్బయ్య ఏసియన్ రిపోర్టర్ శనివారం మధ్యాహ్నం తన ద్విచక్ర వాహనంలో సిద్ధవటం నుండి ఒంటిమిట్టకు ప్రయాణిస్తుండగా సిద్ధవటం ప్రధాన బస్టాప్ లో తన సమీప బంధువైన పండుగాయల ప్రశాంతి వాహన ఆపి భాకరాపేటలో దించాలని వాహనం వెనక ఎక్కినది వెంకటసుబ్బయ్య వెంకటసుబ్బయ్య ఏపీఎస్పీ 11వ బెటాలియన్ ప్రధాన గేటు సమీపం వెళ్ళగానే ఎదురుగా భాకరాపేట వైపు నుంచి బి మఠం మండలం చౌదరి వారి పల్లె గ్రామానికి చెందిన కత్తి చరణ్ అతివేగంగా ద్విచక్ర వాహనంలో వచ్చి వెంకటసుబ్బయ్య ఢీకొన్నారు ఈ ప్రమాదంలో వెంకటసుబ్బయ్య అక్కడికక్కడే మృతిచెందగా వెనక కూర్చున్న ప్రశాంతికి స్వల్ప గాయాలయ్యాయి చరణ్ కు తీవ్ర గాయాలు అవ్వడంతో 108 వాహనంలో వైద్యం కోసం రిమ్స్ కు తరలించారు సమాచారం తెలుసుకున్న సిద్ధవటం పోలీ సులు ఘటనాచలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు అనంతరం



మృతదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్ లో పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## ఖలిస్థానీ చిచ్చు!

దిల్లీ: ఖలిస్థానీ సానుభూతిపరుల ఆగడాలతో భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన జీ20 సదస్సు తర్వాత ఇవి మరింత తీవ్రమయ్యాయి.ఫలితంగా ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలకు బ్రేక్ పడింది. రాజకీయ విభేదాలు పరిష్కారమైన తర్వాతే ఈ చర్చలను పునఃప్రారంభిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది. 'కెనడాలో చోటుచేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దిల్లీ వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

# కడప జిల్లా కరువు, రైతాంగ సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించండి.



:17: సెప్టెంబర్:కడప నగరం
జిల్లా ఇంచార్జ్ మంత్రి కి ఆదిమూలపు సురేష్ గారికి వినతిపత్రం ఇచ్చిన ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని తక్షణం కరువు జిల్లాగా ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలని శనివారం కడప జిల్లా పర్యటనకు వచ్చిన కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్ గారికి కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో కేవలం 40 శాతం సాగు భూమిలో మాత్రమే విత్తనాలు వేశారని అందులో కూడా అత్యధిక పంటలు ఎండుదశకు వచ్చాయని తెలిపారు. ఆగస్టు నెలలో రికార్డు స్థాయిలో వర్షాభావం నెలకొందని దీని గురించి వాతావరణ శాఖ ముందస్తుగా హెచ్చరించిన ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పంటలు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు జిల్లా పరిషత్ సమావేశంలో నిన్న జరిగిన ఐఎబి సమావేశంలోనూ రైతులను ఆదుకునే నిర్ధిష్ట చర్యల గురించి చర్చించకపోవడం దారుణం అన్నారు ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50000 పంట వేయలేని రైతులకు ఎకరాకు 30000 ఉపాధి హామీ పనుల ద్వారా అదనంగా వంద రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు పట్టణాల్లో వలసలు పెరుగుతున్నందున ఉపాధి పనులు పట్టణాల్లో కూడా కల్పించాలన్నారుసాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలోనూ పనులు పూర్తి చేయడంలోనూ గత నాలుగు సంవత్సరాలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. కెసి కెనాల్ కాలువకు నీరు ఎప్పటి వరకు అందుతుందో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కడప జిల్లా రైతుల కష్టాలను చర్చించి కరువు సహాయ చర్యలు నీటి ప్రాజెక్టులకు నిధులు సాధించాలని జిల్లా ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి ఇతర మార్గాల్లో అధికారాన్ని పొందాలనే ప్రయత్నాలను ప్రజలు ఈసడించుకుంటారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. గత పది సంవత్సరాలుగా సాగునీటి ప్రాజెక్టులు గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగ రాజోలు జలాశయం లాంటి సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందన్నారు కేసీ కెనాల్ ఐకట్టు కింద 90000 ఎకరాలు వరి పంటకు ఈ సంవత్సరం నీరు అనే పరిస్థితి లేదన్నారు తక్షణమే రాజోలు జలాశయం నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆయన తెలిపారు ప్రాజెక్టుల కింద ఉన్న పంట కాలవలను కూడా పూర్తి చేయటం లో పాలకపక్షం నిర్లక్ష్యం చేశారని తెలిపారు కడప జిల్లా రైతాంగ సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకొచ్చారు వినతి పత్రం ఇచ్చిన వారిలో పెండ్లి మరి మండల రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు

## చొరబాట్లు ఆగాలంటే మోదీకే ఓటేయండి

బిహార్‌లో జరిగిన ర్యాలీలో హోం మంత్రి అమిత్ షా
నితీశ్, లాలూవి బుజ్జగింపు రాజకీయాలని ఆరోపణ

ఝంఝూర్‌పూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరోసారి అధికారం ఇవ్వకుంటే బిహార్‌లోని సరిహద్దులకు సమీపంలోని ప్రాంతాలు అక్రమ చొరబాటుదార్లతో నిండిపోతాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు.

# చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా కాగడలతో ర్యాలీ



17:సెప్టెంబర్:కడప జిల్లా ప్రొద్దుటూరులో శీ నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డా. జి వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి శివాలయం సెంటర్ వరకు కాగడాలతో పెద్ద ఎత్తున ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేబీవుల్లా, కౌన్సిలర్ మహమ్మద్ మొహిద్దిన్, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధన రెడ్డి విశ్వనాథరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, టి ఎన్ టి యు సి అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర,29 రామ్ సంజీవరెడ్డి ,రెడ్డి ఆదేశాల మే రాజుపాలెం ఎక్స్ సర్పంచ్ సానా వెంకటసుబ్బారెడ్డి,కడప పార్లమెంటు రైతు కార్యదర్శి ముదిరెడ్డి పద్మనాభరెడ్డి,పూడూరు శ్రీనివాసులు రెడ్డి మాజీ సర్పంచ్,కులూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కొత్రపాడు సర్పంచ్ ధన రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి,సహదేవరెడ్డి, గోపిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్పంచ్ వెంగళయపల్లె, గోపిరెడ్డి రామనాథరెడ్డి, పర్లపాడు చౌరెడ్డి, టంగుటూరు కాచిన శ్రీనివాస్ రెడ్డి,ధని రెడ్డి రఘునాథరెడ్డి, అరుణ్ సర్పంచ్,వెంకటసుబ్బయ్య,లక్ష్మీ నరసయ్య,సాగర్, ధన రెడ్డి జగన్ రెడ్డి, పంగి సామెల్,గోపల్లె పద్మావతమ్మ, కరీముల్లా, రామతులసమ్మ, తిరుపతమ్మ, పర్లపాడు రామిరెడ్డి, జయ రాములు, శేఖర్, రామ్ రెడ్డి, ప్రతాప్, గాదె గూడూరు సురేష్ నాయుడు, హరి నాయుడు, కొమార్ల వెంకటరెడ్డి గాదె గూడూరు , చిన్నశెట్టి పల్లె సిద్దయ్య, పగిడాల యన్నం చంద్రశేఖర్ రెడ్డి, అర్కట వేముల గంగిరెడ్డి,ఎల్వి రమణారెడ్డి వీర సాగర్ రెడ్డి,నరేంద్రారెడ్డి, రాంభూపాల్ రెడ్డి,

అయ్యవారిపల్లె పిల్ల గోపాల్, అయ్యవారిపల్లె భాస్కర్,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కడప పార్లమెంట్ శిరిగి రెడ్డి నాగముణి రెడ్డి,9వ వార్డు కరీముల్లా, శ్రీనివాసులు,35 వార్డ్ నాగ సుబ్బరాయుడు, మరియు నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానుపాల్గొన్నారు.ప్రొద్దుటూరు నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్టా చరణ్ కుమార్, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీనారాయణమ్మ, 40 వార్డు లక్ష్మీదేవి, ఆనంద్ ఎస్సీ సెల్ స్టేట్ సెక్రటరీ,, %uచీూఖీ% స్టేట్ సెక్రెటరీ పొందూరి రాజేష్ నాయుడు,బి గుర్రప్ప, ఎం గోవిందు, కె వీరశేఖర్, ఎస్ కమల్ భాష, బి రాజు, బి శివ నర్సింహులు యాదవ్,గుర్రం. దావీదు, ఏ. శేఖర్, యు. రాజా షేక్షావల్లి,సలసయ్య, ఎక్స్ కౌన్సిలర్ సుర సుర సాల్లయ్య,సి నరసింహ,ఎన్ రంగనాథ్ రెడ్డి,దుర్గారెడ్డి,

మహేంద్ర,విజయరాజు,
రూలర్ రజక సంఘం రమణ , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, ప్రొద్దుటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు కవి,35 వార్డ్ నాగ సుబ్బరాయుడు,అమృత నగర్ బొమ్మిశెట్టి భానుమతి, కడప మహిళా అధికార ప్రతినిధి కోట శ్రీదేవి,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి %ఎ. ూ% ముక్తియార్, సీఎం సురేష్ నాయుడు, నల్లబోతుల నాగరాజు, పైడాల కన్నయ్య16 ఎక్స్ కౌన్సిలర్ సూర్యనారాయణ రెడ్డి, లక్ష్మిరెడ్డి,రాజేష్,రజనీకాంత్,

# కుచ్చు టోపీ పెట్టిన పందిర్ల పల్లి పోస్ట్ మాస్టర్

- పందిళ్లపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చేతివాటం.
- రూ.6 లక్షల వరకూ అవినీతి జరిగినట్లుగా - ప్రాథమిక విచారణలో వెల్లడి.
- బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గీత విధుల నుండి తొలగింపు.లివిచారణ ముమ్మరం చేసిన అధికారులు



17:సెప్టెంబర్:.
లక్కిరెడ్డిపల్లె...గాలివీడు సబ్బు పోస్ట్ ఆఫీస్ పరిధిలోని పందిలపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న గీత వివిధ పథకాల కింద చిన్న మొత్తాల పొదుపు ద్వారా ఖాతాదారులు చెల్లించిన సోమ్మును చేతివాటం ప్రదర్శిస్తూ రూ.6 లక్షల వరకూ కాజేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని విచారణ అధికారి రాయచోటి సబ్ డివిజనల్ పోస్టల్ ఇంచార్జ్ కె.అమరనాధ్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనికీల్లో భాగంగా పందిళ్లపల్లి సబ్ పోస్టాఫీస్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించగా అక్కడ జరిగిన అవినీతి వెలుగులోకి వచ్చిందన్నారు. ఖాతాదారుల వద్ద సొమ్మును వసూళ్లు చేసిన బీపీఎం గీత పోస్టాఫీస్ లో మాత్రం ఆసొమ్మును జమ చేయకుండా కాజేసినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు.వెంటనే ఆమెను విధుల నుండి తొలగించి విచారణ ముమ్మరం చేసినట్లు వారు స్పష్టం చేశారు.అయితే గ్రామంలోని చాలామంది ఖాతాదారులు తమ ఖాతా పుస్తకాలను బీపీఎం గీత వద్దనే ఉంచడం,నగదు చెల్లింపులు జరిగినప్పుడు ఖాతాదారుల పుస్తకాల్లో నమోదు చెయ్యకపోవడం మరియు ఎలాంటి సీల్ గానీ, ముద్రించకపోవడం వంటి చర్యలతో ఖాతాదారుల సొమ్మును అవలీలగా కంచే చేను మేసిందన్న చందంగా బీపీఎం చేతివాటం ప్రదర్శించినట్లుగా విచారణలో తేలిందన్నారు.ఇంకా విచారణ జరుగుతున్నందున పూర్తిస్థాయి విచారణ అనంతరం నిందితురాలిపై చట్టపరమైన చర్యలు తీలుకోవడం జరుగుతుందన్నారు.అవసరమైతే ఖాతాదారుల ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదుచేసి స్వాహా అయిన సొమ్మును రికవరీ చేస్తామన్నారు.బాధితులు చెల్లించిన సొమ్ముకు రశీదు వుంటే తమను సంప్రదిస్తే తప్పకుండా రికవరీ చేయిస్తామన్నారు.ప్రజలు తపాలా శాఖపై ఎంతో నమ్మకంతో కూలీ,నాలీ చేసుకుని,వృద్ధులు, వితంతువులు చిన్నతరహా ఉద్యోగస్తులు ఆర్డి, ఆర్ పి ఎల్ఐ, టీ,డీ ఎస్ఎస్ఎ ,మహిళ సమ్మన్ యోజన తదితర పొదుపు పథకాల్లో పొదుపు నిమిత్తం చెల్లించిన సొమ్మును అక్రమంగా అన్యాయంగా బీపీఎం గీతా కాజేయడం పట్ల ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తపాలా శాఖ ఉన్నత అధికారులు బ్రాంచ్ ఆఫీస్ కార్యాలయంలో జరిగిన లావాదేవీలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, జరిగిన అవినీతిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని గ్రామస్థులు,ఖాతాదారులు కోరుతున్నారు.

# వైసీపీకి నేను ఓటు వేసి - నా చెప్పుతో నేను కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది

:17:సెప్టెంబర్:
కడప జిల్లా ఖాజీపేట లో డి ఎల్ హాట్ టాపిక్
... చంద్రబాబు అరెస్టుపై సంచలన ఆరోపణలు చేసిన మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి...చంద్రబాబు నాయుడు కు రిమాండ్ విధించిన జడ్జిపై సంచలన ఆరోపణలు చేసిన మాజీ మంత్రి డియల్ చంద్రబాబు 28 పేజీల రిమాండ్ రిపోర్ట్ లో ఎక్కడ తప్పు చేసినట్లు లేదు.. న్యాయ చరిత్రలోనే ఇటువంటి ఆర్డర్ ఇచ్చిన జడ్జి ఎక్కడా లేదు..ఎటువంటి ఆధారాలు లేకుండా రిమాండ్ విధించారు... జడ్జిమెంట్ రిపోర్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది...జగన్మోహన్ రెడ్డి లాగా దేశం విడిచి వెళ్లే వ్యక్తి కాదు ఎప్పుడు విచారణకు పిలిచిన హాజరయ్యే వ్యక్తి చంద్రబాబు...

72 సంవత్సరాల వయసు ఉండి ఆరోగ్య సమస్యలు కలిగిన వ్యక్తిని జైలుకు పంపడం దారుణం...

జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును జైలుకు పంపారు... నంద్యాలలో అరెస్టు చేస్తే అక్కడే ఉన్న కోర్టులో హాజరు పరచాలి.. జగన్మోహన్ రెడ్డి తండ్రి స్నేహితుడిగా సలహా ఇస్తున్న కక్ష సాదింపులు మానుకోవాలి...రాష్ట్రంలో విద్యుత్ శక్తి రోజుకు మూడు నాలుగు గంటలు కూడా లేదు.. విద్యుత్తును కొనేందుకు డబ్బు లేదని అధికారులు అంటున్నారు...ఇంతటి ఘోరమైన పరిస్థితి ఎప్పుడూ లేదు..

దీనికి కారణం ముఖ్య మంత్రిదా అధికారుల దా తెలియడం లేద...కేసీ కెనాల్ కు నీరు ఇవ్వలేమంటున్నారు అధికారులు ప్రత్యామ్నాయ పైరుకు కావలసిన విత్తనాలు ఎరువులు ఇవ్వాలి...కనీసం ప్రభుత్వం దగ్గర జీతాలు ఇచ్చేందుకే డబ్బు లేదు..నిన్న ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించారు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో నే సౌకర్యాలు లేవు..జగన్ మసిపూసి మారేడు కాయ చేయాలనుకుంటున్నాడు...

మార్గదర్శి దేశంలోనే బ్రహ్మాండమైన చిట్ పండ్ కంపెనీ దానిని వేధిస్తున్నారు జగన్...జగన్ తనకు వ్యతిరేకంగా రాసిన పత్రికలను వ్యక్తులను వేధిస్తున్నారు...



# ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం

హైదరాబాద్,సెప్టెంబర్16 దశాబ్దాలుగా సాగునీటి కోసం కలలుగంటున్న పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రజల చిరకాల వాంఛ మరికొన్ని గంటల్లో సాకారం కానుంది. ఈ నేపథ్యంలో పాలమూరు ప్రాజెక్టు గురించి మంత్రి కేటీఆర్ భావోద్వేగంగా ట్వీట్ చేశారు. తరతరాల ఎదురు చూపులు ఫలించే వేళ, పల్లేర్లు మొలిచిన పాలమూరులో పాలనురగల జలహేల, వలసల వలపోతల గడ్డపైన ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం ఆవిష్కృతం కానుందన్నారు. కరువు కరాళ నృత్యం చేసిన భూముల్లో కృష్ణమ్మ జల తాండవం చేయనుందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.

## మరణానంతరం జాహ్నవికి డిగ్రీ



వాషింగ్టన్,సెప్టెంబర్16 అమెరికాలో పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొనడంతో మృతి చెందిన తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల(23)కు మరణాంతరం డిగ్రీ ఇవ్వాలని ఆమె చదివిన నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ నిర్ణయించింది. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన జాహ్నవి 2021లో సౌత్ లేక్ యూనియన్‌లోని ఈ యూనివర్సిటీలో మాస్టర్స్ చేరారు. ఈ ఏడాది జనవరి 23న ఆమె కాలినడకన వెళ్తుండగా అతి వేగంతో దూసుకొచ్చిన పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఢీకొంది. దాంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. జాహ్నవి మృతిపై సంతాపం వ్యక్తం చేసిన యూనివర్సిటీ వీసీ ఆమెకు మరణాంతరం డిగ్రీ ప్రదానం చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. మరోవైపు, జాహ్నవి మరణం తర్వాత పోలీస్ అధికారి డానియల్ ఆడెరర్ జోకులు వేసుకుంటూ నవ్వుతూ మాట్లాడిన వీడియో ఇటీవల బయటపడిన విషయం తెలిసిందే.. దీనిపై సర్వత్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. జాహ్నవి కందులకు న్యాయం చేయాలని, సియాటిల్ పోలీస్ అధికారులు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 200 మందికిపైగా విద్యార్థులు జాహ్నవి ప్రమాదానికి గురైన స్థలం వద్ద ర్యాలీ నిర్వహించారు. జాహ్నవి మృతిపై సీరియస్‌గా దర్యాప్తు జరుపాలని ఇండో అమెరికన్ చట్టసభ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నలబై ఐదేళ్ల నాటి ప్రిన్సెస్ డయానా స్వెటర్ వేలం



లండన్,సెప్టెంబర్16 నాలుగు దశాబ్దల క్రితం బ్రిటన్ రాకుమారి డయానా ధరించిన ఎరుపు రంగు స్వెట్టర్ అంచనాలను మించిన ధర పలికింది. సోత్‌బైస్ ఆన్‌లైన్ ఫ్యాషన్ ఐకాన్ సేల్‌లో గుర్తు తెలియని వ్యక్తి ఈ స్వెట్టర్‌ను 1.1 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.9.1 కోట్లు) కొన్నాడు. రాజ కుటుంబానికి చెందిన వస్తువుకు అంచనాకు మించి ఇంతటి ధర పలకడం ఇదే మొదటిసారి. గురువారం ఆఖరి రోజు చివరి 15 నిమిషాల వరకు ఈ స్వెటర్‌కు అత్యధికంగా 1.90 లక్షల డాలర్ల వరకు పలికింది. చివరి నిమిషాల్లో ఒక్కసారిగా 11 లక్షల డాలర్లకు బిడ్ వేశారని సోథ్‌బీ తెలిపింది. జనవరిలో సోథ్‌బీ సంస్థ నిర్వహించిన డయానా ధరించిన బాల్ గౌన్ సైతం రూ.5 కోట్లకు పైగా పలకడం గమనార్హం.

## యుద్ధ విమానాల ప్లాంట్‌ని సందర్శించిన కిమ్



మాస్కో,సెప్టెంబర్16 రష్యా పర్యటనలో ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జొంగ్ ఉన్ శుక్రవారం యుద్ధ విమానాల ఫ్యాక్టరీని సందర్శించారు. కొమ్సోమోల్‌స్క్ ఆన్ అముర్‌లోని ఫ్యాక్టరీలో అత్యంత ఆధునిక ఫైటెర్ జెట్ ఎస్‌యూ-57ను కిమ్ ఆసక్తికరంగా పరిశీలిస్తున్నట్లుగా ఉన్న వీడియోను రష్యా కేబినెట్ విడుదల చేసింది. ఒక ఎస్‌యూ-35 ఫైటెర్ జెట్ ల్యాండ్ అయినప్పుడు కిమ్ చప్పట్లు కొడుతున్నట్లుగా ఉంది. కిమ్ సుఖోయ్ ఎస్‌జే-100 ప్యాసింజర్ విమానాల ప్లాంట్‌ను కూడా సందర్శించారని తెలిపింది. కిమ్ వెంట రష్యా ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ ఉన్నారు.

# ఎన్నో అడ్డంకులు ఎదురైనా అధిగమించాం : హరీశ్‌రావు



హైదరాబాద్,సెప్టెంబర్16:అవాంతరాలు, అడ్డంకులను అధిగమిస్తూ, కుట్రలను ఛేదిస్తూ, కేసులను గెలుస్తూ.. కృష్ణమ్మ నీళ్లు తెచ్చి పాలమూరు ప్రజల పాదాలు కడుగుతానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. పాలమూరు ప్రజల దశాబ్దాల కల, తరతరాల ఎదురుచూపులు నెరవేరే సమయం ఆసన్నమైం దన్నారు. నెర్రెలు బారిన పాలమూరు నేలను తడిపేందుకు కృష్ణమ్మ పైకెగసి రానుందని చెప్పారు. ఉమ్మడి పాలనలో పాలమూరులో కరువు కాటకాలు, ఆకలి కేకలు, వలస బతుకులు.. ఒక్క మాటలో చెప్పాలంటే జీవనవిధ్వంసం జరిగిందని చెప్పారు. నాడు పాలకులు మారినా పాలమూరు బతుకులు మాత్రం మారలేదు. తాగు, సాగునీటికి తండ్లాట తప్పలేదని వెల్లడించారు. కానీ పదేండ్ల స్వరాష్ట్రంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పాలమూరు దశ దిశ మారిందన్నారు. నదీజలాలు ఎదురెక్కుతూ, చెరువులు తడలుగొడుతూ, వాగులు జాలువారుతూ, ఎండిన చేల దాహార్తిని తీర్చుతున్నాయని, పచ్చదనాన్ని పరుస్తున్నాయని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తితో 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుండడం గొప్ప విషయమని తెలిపారు. ఇది తెలంగాణ సాధించిన ఈ శతాబ్దపు అద్భుత విజయమని పేర్కొన్నారు. పాలమూరు జల విజయం సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైందంటూ మంత్రి హరీశ్ రావు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. నేడు నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న విషయం తెలిసిందే.

# వేల ఏళ్ల తరువాత సహారా ఎడారిలో పచ్చదనం





భూమి ఇతర గ్రహాలకు చాలా భిన్నమైనది. ఇక్కడి వాతావరణం మారుతూ ఉంటుంది. కొన్ని లక్షల సంవత్సరాలలో వాతావరణం తీరుతెన్నులు సంపూర్ణంగా మారుతుంటాయి. ఇలాంటి మార్పులు ఇతర గ్రహాలలో చాలా అరుదుగా కనిపిస్తాయి. ఒకప్పుడు సహారా ఎడారిగా పచ్చగా ఉండేదనడానికి కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. అయితే ఇలాంటి మార్పు ఎలా సంభవించిందో ఇప్పటివరకు శాస్త్రవేత్తలు తెలుసుకోలేకపోయారు. అయితే తాజా పరిశోధన దీనిపై కొంత క్లారిటీని తీసుకువచ్చింది. ఆఫ్రికాలోని సహారా ఎడారి 92 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ప్రపంచంలోనే అతిపెద్ద ఎడారి. కొన్ని వేల సంవత్సరాలకు ఒకసారి ఇది ఇది ఆకుపచ్చగా మారుతుంది. అప్పుడు ఇక్కడ నీటిపై ఆధారపడే జంతువులు, సవన్నా మైదానాలు, నదులు, సరస్సులు కనిపిస్తాయి. నేచర్ కమ్యూనికేషన్స్‌లో ప్రచురితమైన అధ్యయనంలో సహారా ఎడారిలో ఎప్పుడు తడి కాలాలు సంభవిస్తాయి? దీనికి సూర్యుని చుట్టూ తిరిగే భూమి కక్ష్య ఎలాంటి పాత్రను పాత్ర పోషిస్తుందో వివరించారు.సహారాలో మంచు యుగం ప్రభావం కూడా కనిపించింది. బ్రిస్టల్, హెల్సింకి విశ్వవిద్యాలయానికి చెందిన వాతావరణ శాస్త్రవేత్త ఎడ్వర్డ్ ఆర్మ్‌స్టాం÷-రగ్ విడుదల చేసిన ఒక ప్రకటనలో.. సహారా ఎడారిని సవన్నాలేదా ఫారెస్ట్‌గా మార్చే ప్రక్రియ భూమిపై అత్యంత అద్భుతమైన పర్యావరణ మార్పులలో ఒకటని పేర్కొన్నారు. ఈ సంఘటనలు ఎప్పుడు, ఎలా జరిగాయో వెల్లడించడానికి ఆఫ్రికాలో క్లైమేట్ మోడలింగ్ అధ్యయనం జరిగిందన్నారు.

చరిత్రలో సహారా ఎడారి పచ్చగా మారుతుందనే వాదనకు మద్దతు ఇచ్చే అనేక ఆధారాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అధ్యయనంలో ఈ పచ్చదన ప్రక్రియ సూర్యుని చుట్టూ భూమి కక్ష్యలోని ప్రీసెషన్ ప్రక్రియ ద్వారా నిర్ణయమవుతుందని సూచించారు. భూమి కొన్నిసార్లు దాని సొంత అక్షం మీద కదలినప్పుడు సంభవించే మార్పుల కారణంగా భూమిపై ఏర్పడే రుతువులు దాదాపు ప్రతి 21 వేల కాలచక్రాలకు ప్రభావితం అవుతాయి. ఫలితంగా వర్షపాత పరిస్థితులు ఏర్పడి ఆఫ్రికా రుతుపవనాలు నియంత్రితమవుతాయి. ఫలితంగా సహారాలో పచ్చదనం వ్యాపిస్తుంది. ఉత్తర ఆఫ్రికాలో ప్రతి 21 వేల సంవత్సరాలకు విపరీత వాతావరణమార్పులు సంభవిస్తాయని, వీటిని భూమి తిరిగే కక్ష్య నిర్ణయిస్తుందనేది నిర్ధారించడానికి ఈ అధ్యయనంలో క్లిష్టమైన వాతావరణ నమూనాలను ఉపయోగించారు. ఈ మార్పు ఉత్తర అర్ధగోళంలో, పశ్చిమ ఆఫ్రికాలో రుతుపవన వ్యవస్థ శక్తిని మరింతగా పెంచుతుంది. ఫలితంగా సహారాలో వర్షపాతం విస్తృతంగా వ్యాపిస్తుంది. దీంతో ఎడారిలో పచ్చదనం కనిపిస్తుంది. అధ్యయనంలో కనుగొన్న ఒక ప్రత్యేక విషయం ఏమిటంటే.. ఉత్తర ఆఫ్రికాలోని తేమతో కూడినప్రాంతాలు విపరీత వాతావరణమార్పులకు అంతగా గురికావు. ఎందుకంటే అక్కడి మంచు పలకలు అధిక అక్షాంశాలలో వ్యాపిస్తాయి. ఈ షీట్లు వాతావరణాన్ని చల్లబరుస్తాయి. ఫలితంగా రుతుపవనాల ప్రభావం కనిపించదు. సహారాలో సుమారు 5000 సంవత్సరాల క్రితం వరకు పచ్చదనం ఉండేది. ఇది భూమి కక్ష్య యొక్క వంపు 24.1 డిగ్రీలుగా మారిన సమయంలో జరిగింది.

# చాళుక్యుల కాలం నాటి గణేశుని విగ్రహం లభ్యం



హైదరాబాద్,సెప్టెంబర్16: హైదరాబాద్ శివారులోని పెద్ద గోల్కొండ గ్రామంలో కళ్యాణీ చాళుక్యుల కాలంనాటి గణేశుని విగ్రహాన్ని చరిత్రకారులు గుర్తించారు. చరిత్ర పరిశోధకుడు డాక్టర్ ఎస్. జైకిషన్ ఇచ్చిన సమాచారం మేరకు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, కొత్త తెలంగాణ చరిత్ర బృందం నిర్వాహకులు శ్రీరామోజు హరగోపాల్, బీవి భద్రగిరీశ్‌లు పెద్దగోల్కొండ గ్రామంలోని భగీరథ శివాలయం, ఆంజనేయ ఆలయాల్లోని చారిత్రక శిల్పాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శివాలయం ముందు మూడడుగుల వెడల్పు, నాలుగడుగుల ఎత్తు, రెండడుగుల మందంతో నల్లశానపు రాతిలో చెక్కిన గణేశుని రెండు చేతుల్లో దంతం, కుడుము ఉన్నాయని, తలపై చిన్నకిరీటం, లలాటహారం, ఉదరబంధం, నాగయజ్ఞోపవీతం, బాహువలయాలు కంకణాలు, కాళ్ళకు కడియాలు ధరించి, లలితాసనంలో కూర్చొని ఉన్నాడని ప్రతిమాలక్షణాన్ని అనుసరించి ఈ విగ్రహం, క్రీ.శ.12వ శతాబ్దికి చెందిన కళ్యాణీ చాళుక్య శిల్పశైలికి అద్దం పడుతుందని చెప్పారు. గణేశుని విగ్రహం పక్కన కాకతీయ స్తంభం, కప్పురాయి, శిఖరశిథిలాలు, గ్రామంలోని ఆంజనేయాలయంలో క్రీ.శ.13వ శతాబ్దికి చెందిన చక్కటి ఉమామహేశ్వర శిల్పం, అద్భుతంగా అలంకరించిన నంది విగ్రహాలున్నాయని వీటిని శివాలయం నుంచి ఇక్కడికి తరలించినట్లు స్థానికులు చెప్పినట్లు వెల్లడించారు. పెద్దగోల్కొండలో గుర్తించిన గణేశ, ఉమామహేశ్వర, నంది విగ్రహాలు కళ్యాణీ చాళుక్య, కాకతీయుల కాలానికి చెందినవని, ఇవి హైదరాబాద్ నగర చరిత్రను మరో 4 వందల ఏండ్ల ముందుకు తీసుకెళ్తున్నాయని చెప్పారు. చారిత్రక ప్రాధాన్యం గల ఈ శిల్పాలపైనున్న రంగులను తొలగించి, పీఠాలపై నిలబెట్టి, చారిత్రక వివరాలతో ఫలకాలను ఏర్పరచి, భద్రపరిచి భావితరాలకు అందించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలతో ముందుగానే బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ



మాడ్రిడ్,సెప్టెంబర్16ః తల్లి పాలపై విశ్లేషణల ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించవచ్చని స్పెయిన్ పరిశోధకులు వెల్లడించారు. రొమ్ముక్యాన్సర్‌కు కారకమయ్యే ట్యూమర్ డీఎన్‌ఏ రొమ్ము క్యాన్సర్ ఉన్న తల్లుల పాలల్లోనూ ఉన్నట్టు పరిశోధకులు చెప్పారు. స్పెయిన్‌లోని వాల్ డీ హెబ్రాన్ యూనివర్సిటీ బ్రెస్ట్ క్యాన్సర్ గ్రూప్ హెడ్ డా.క్రిస్టినా సౌరా నేతృత్వంలో ఈ పరిశోధనలు నిర్వహించారు. సాధారణంగా రొమ్ము క్యాన్సర్ రోగుల్లో ట్యూమర్ డీఎన్‌ఏ ఉంటుంది. యూనివర్సిటీకి చెందిన దవాఖానలో రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ గర్భిణి చేరారు.తన పాల ద్వారా బిడ్డకు కూడా క్యాన్సర్ సోకుతుందేమోనని ఆమె భయపడ్డారు. ఏడాది క్రితం శీతలీకరణం చేసిన పాలను ఆమె పరిశోధకులకు అందించగా.. ఆ పాలపై పరిశోధనలు చేసి అందులో ట్యూమర్ డీఎన్‌ఏ ఉన్నట్టు గుర్తించారు. అనంతరం 15 మంది తల్లుల నుంచి పాల శాంపిళ్లను సేకరించి.. నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్ (ఎన్‌జీఎస్), డ్రాప్లెట్ డిజిటల్ పీసీఆర్ టెక్నాలజీతో పరీక్షించగా అందులో 13 మంది తల్లుల పాలల్లో ట్యూమర్ డీఎన్‌ఏ ఉన్నట్టు నిర్ధారించారు. పరిశోధకులు వీహెచ్‌ఐవో-వైడబ్ల్యూబీసీ జెన్ ప్యానెల్‌ను రూపొందించారు. అయితే ఈ పాల వల్ల పిల్లలకు ఎటువంటి ప్రమాదం ఉండదని డా.క్రిస్టినా సౌరా తెలిపారు.

# కుక్కల బెడదపై స్పందించిన బ్రిటన్ ప్రధాని



లండన్, సెప్టెంబర్16 ప్రధాని రిషి సునాక్ బ్రిటన్‌లో పెరుగుతున్న కుక్కల బెడదపై దృష్టి సారించారు. ఈ క్రమంలో అత్యంత ప్రమాదకరమైన శునకజాతిపై నిషేధం విధించారు. బ్రిటన్‌లో పెరుగుతున్న కుక్క కాట్లను నివారించేందుకు రుషి సునాక్ అమెరికన్ ఎక్స్‌ఎల్ బులీ జాతికి చెందిన కుక్కల పెంపకంపై నిషేధం విధించారు. సందర్భంగా సునాక్ మాట్లాడుతూ అమెరికన్ ఎక్స్‌ఎల్ బులీ డాగ్స్ మనుషులకు ప్రమాదకరంగా పరిణమించాయని,
ముఖ్యంగా ఇవి చిన్నారులపై దాడులు చేస్తున్నాయన్నారు. ఈ తరహా కుక్కలు దాడులకుపాల్పడటానికి సంబంధించిన కొన్ని వీడియోలను ఆయన షేర్ చేశారు. ఒక వీడియోలో ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన శునకాలతో సమస్య లేదని, అయితే ఎక్స్‌ఎల్ బులీ డాగ్స్ ప్రవర్తన ఎప్పుడు ఎలా ఉంటుందో గుర్తించలేమన్నారు. ÷-రిటన్‌లో పెరుగుతున్న కుక్కల బెడద నివారణకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తెలియజేశారు. ఇటీవల జరిగిన దాడులకు కారణంగా నిలిచిన కుక్కల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నామన్నారు. ప్రజల రక్షణకు అవసరమైన అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని తెలిపారు.




## రెండు రకాల అకౌంట్లను ప్రారంభించిన ఉజ్జీవన్ బ్యాంక్

ముంబై : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి) ప్రీమియం కస్టమర్ విభాగం కోసం మాక్సిమా సేవింగ్స్ అకౌంట్, బిజినెస్ మాక్సిమా కరెంట్ అకౌంట్‌ను ప్రవేశపెట్టింది.మాక్సిమా సేవింగ్స్ ఖాతాపై వార్షిక వడ్డీ రేటు 7.5 శాతం వరకు ఉంది, ఇది పరిశ్రమలో అత్యధికంగా ఉంటుంది. కస్టమర్‌లు రూ.1 లక్షతో ఖాతాను తెరవవచ్చు. మాక్సిమా సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లలో రూ.15 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని నిర్వహించడానికి కస్టమర్‌లు వెసులుబాటును కలిగి ఉంటారని బ్యాంక్ ఎండి, సిఇఒ ఇట్టిరా డేవిస్ తెలిపారు.




## పిల్లల చదువుకు రూ.50 లక్షలు కావాలా..??

### ఇలా ప్లాన్ చేసుకోండి..

కొంత కాలంగా దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోతోంది. దీంతో చాలా మంది తమ ఆర్థిక ప్రణాళికల విషయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.రానున్న కాలంలో పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత విద్యకు నిధులు, వృద్ధాప్యం వరకు అన్నింటికీ ముందుగానే ఆర్థిక ప్రణాళిక వేసుకుంటున్నారు. ఎలాంటి టెన్షన్ లేకుండా బాధ్యతలను నిర్వర్తించాలనుకుంటే ఇలా ప్లాన్ చేసుకోండి. ప్రతి నెల రూ.5,000 పెట్టుబడితో పిల్లలకు 20 ఏళ్లు వచ్చేసరికి రూ.50 లక్షలు ఎలా సమీకరించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

ప్రస్తుతం సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పెట్టుబడి విధానం చాలా ప్రాచుర్యం పొందింది. దీని ద్వారా మీరు మ్యూచువల్ ఫండ్‌లో డబ్బును పెట్టుబడి పెట్టండి. ఇది మార్కెట్‌తో ముడిపడి ఉన్నందున స్థిర వడ్డీ రేటు రాబడికి హామీ ఇవ్వబడదు. అయితే నేరుగా ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయటం కంటే ఎస్ఐపీ రూపంలో పెట్టుబడులు పెట్టడం తక్కువ రిస్క్ కలిగి ఉంటుంది. అలాగే ఇది దీర్ఘకాలంలో మంచి రాబడిని, సంపదను నిర్మిస్తుందని




నిపుణులు చెబుతుంటారు. దీనిద్వారా ఇన్వెస్టర్లు చక్రవడ్డీ ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ పెట్టుబడి విధానంలో సగటున 12 శాతం నుంచి ఎక్కువ రాబడిని కూడా పొందవచ్చు.

మీకు పిల్లలు పుట్టగానే వారి పేరుమీద ప్రతినెల రూ.5,000 చొప్పున ఎస్ఐపీ రూపంలో 20 ఏళ్ల పాటు పెట్టుబడి ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ లెక్కన మొత్తం కాలంలో మీరు రూ.12 లక్షలు పెట్టుబడిగా పెడతారు. 12 శాతం సగటు రాబడిని పరిగణిస్తే మొత్తం రూ.37,95,740 వడ్డీని పొందుతారు. అంటే 20 ఏళ్ల కాలం పూర్తైన తర్వాత ఈ మొత్తం

రూ.49,95,740 అంటే ఇంచు మించు రూ.50 లక్షలు పొందుతారు. అయితే ఈ పెట్టుబడిని మరో ఐదేళ్ల పాటు కొనసాగిస్తే రూ.94,88,175 రాబడిగా పొందవచ్చు. ఇదే సమయంలో 15 శాతం రాబడిని పొందినట్లయితే మరింత భారీ మొత్తాన్ని పిల్లల పెళ్లి లేదా చదువు అవసరాల కోసం పొందవచ్చు.

## కస్టమర్లకు షాకిచ్చిన ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్!

### సెప్టెంబర్ 21 నుంచే..




ప్రముఖ ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంక్ తమ కస్టమర్లకు షాకిచ్చింది. బేస్ రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటును పెంచినట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా ప్రకటించింది.మార్పులు సెప్టెంబర్ 21 నుంచి అమలులోకి వస్తాయి.కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రస్తుతం ఉన్న బేస్ రేటును 11.20 శాతం నుంచి 11.40 శాతానికి పెంచింది. అలాగే బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (%దీూా=% )ను 16.20 శాతం నుంచి 16.40 శాతానికి పెంచింది. దీంతో రుణ గ్రహీతలపై వడ్డీ భారం మరిం?త పెరగనుంది. అలాగే ఈఎంఐలపైనా దీని ప్రభావం పడనుంది.

ఉద్యోగులకు 1,63,635 ఈక్విటీ షేర్లు

ఇక కరూర్ వైశ్యా బ్యాంక్ జూలైలో %ఖఎదీ జూూూ% 2011 స్కీమ్, %ఖఎదీ జూూూ% 2018 పథకం కింద ఉద్యోగులకు 1,63,635 ఈక్విటీ షేర్లను స్టాక్ ఆప్షన్‌గా కేటాయించినట్లు ప్రకటించింది. ఒక్కొక్క ఈక్విటీ షేర్ల ముఖ విలువ రూ.2 ఉంటుంది. కాగా శుక్రవారం (సెప్టెంబర్15) వారాంతంలో కరూర్ వైశ్యా బ్యాంక్ షేర్లు 1.84 శాతం లాభంతో రూ.132.75 వద్ద ముగిశాయి.

## లక్షను రూ.80 లక్షలు చేసిన స్టాక్. తక్కువ కాలంలోనే..

ఒక పక్క మార్కెట్లలోకి ఐపీవోలు ప్రవేశిస్తూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుంటే.. మరో పక్క మల్టీబ్యాగర్లు ఊహించని లాభాలను అందిస్తున్నాయి.తక్కువ కాలంలోనే పెట్టుబడిదారులు ధనవంతులుగా మారిపోతున్నారు.ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది రెన్యూవబుల్స్ స్టాక్ గురించే. సోలార్ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. సోలార్ ప్రాజెక్ట్‌లను నిర్వహిస్తున్న ఈ సంస్థ 52.6 పెద్ద ఆర్డర్‌ను అందుకుంది. ఏడాది చివరి నాటికి దీనిని పూర్తి చేయాల్సి ఉంది. దీంతో కంపెనీ స్టాక్ సైతం భారీగా వృద్ధిని నమోదు చేసింది.


శుక్రవారం మార్కెట్లు ముగిసే సమయంలో కంపెనీ షేర్ ధర రూ.1,276.80 వద్ద ఉంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు స్టాక్ 154




శాతం రాబడిని అందించింది. గడచిన నెలరోజుల్లో స్టాక్ 2.73 శాతం మేర తగ్గుదల నమోదు చేసింది. అలాగే మూడేళ్ల కాలంలో ఇన్వెస్టర్లకు 7900% బలమైన రాబడిని అందించింది.

కంపెనీ షేర్లలో ఎవరైనా పెట్టుబడిదారుడు సెప్టెంబర్ 11, 2020లో రూ.15.40 రేటు వద్ద లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి దానిని కొనసాగించి ఉంటే.. ప్రస్తుతం దాని విలువ సుమారు రూ.80 లక్షలకు పైనే ఉండేది.

భవిష్యత్తు సోలార్ ఎనర్జీ కావటంతో ప్రస్తుతం ఈ రంగంలోని కంపెనీలు మంచి ఆదాయాలను, వ్యాపారాన్ని చూస్తున్నాయి. వారీ స్టాక్ తన ఇన్వెస్టర్లను నిరంతరం సంపన్నులు చేస్తూనే ఉంది. అలాగే గత ఐదేళ్ల కాలంలో స్టాక్ ధర 6,109.52 శాతం పెరుగుదలను నమోదు చేసింది. స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.1,314.70గా ఉండగా.. 52 వారాల కనిష్ఠ ధర రూ.1,260.10 వద్ద ఉంది. రానున్న కాలంలో సైతం కంపెనీ మంచి రాబడులను అందించగలదని నిపుణులు భావిస్తున్నారు.



## పురుషుల కంటే మహిళలలో గుండెపోటు రావడానికి కారణాలు ఇవే..

నేటి వేగవంతమైన ప్రపంచంలో, ప్రతిరోజూ కొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి మరియు అభివృద్ధి చెందుతాయి. అయితే, శతాబ్దాలుగా మానవాళిని భయపెడుతున్న ఒక వ్యాధి గుండెపోటు.గుండెపోటు అనేది వృద్ధులలో మాత్రమే వచ్చేది, కానీ ప్రస్తుత ఆహారపు అలవాట్లు మరియు ఒత్తిడితో కూడిన సమాజంతో, గుండెపోటులు 30 సంవత్సరాల వయస్సు నుండి ప్రారంభమవుతాయి. కరోనా అనంతరం గుండెపోటు బారిన పడుతున్న మహిళల సంఖ్య 35 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి.ఆహారం, పని భారం మరియు వంశపార్యంపర్యం వంటి గుండెపోటుకు అనేక కారణాలు ఉన్నాయి. పురుషుల కంటే మహిళలకు గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కొన్ని రోజుల క్రితం బాలీవుడ్ నటి సుస్మితసేన్ తనకు గుండెపోటు వచ్చిందని చెప్పింది. అలాగే కన్నడ నటుడు విజయరాఘవేంద్ర సతీమణి స్పందన కూడా గుండెపోటుతోనే మరణించింది. వీళ్లిద్దరు వయసు యాభై ఏళ్ల లోపే. దీన్నిబట్టి మహిళలు కూడా గుండెపోటు విషయంలో అలసత్వం చూపించరాదని తెలుస్తోంది. ఈ వ్యాసం మహిళల్లో గుండెపోటుకు ప్రధాన కారణాలను తెలుసుకోండి.

### మహిళల్లో గుండె పోటు లక్షణాలు

సాధారణంగా గుండెపోటుకు ముందు వచ్చే లక్షణం ఛాతీలో నొప్పి రావడం, ఛాతీ బిగుతుగా ఊపిరాడనట్లు కావడం. కానీ ఒక్కోసారి ఎలాంటి లక్షణాలు కనబడకుండానే గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి చిన్న చిన్న అసౌకర్యాలు

ఉన్నా కూడా అలసత్వం వహించకుండా జాగ్రత్త పడటం చాలా ముఖ్యం.మెడ, దవడ, భుజాలు, ఛాతీ భాగంలో నొప్పిగా, అసౌకర్యంగా అనిపిస్తే తేలిగ్గా తీసుకోకూడదు.అలాగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నా, ఒక చెయ్యి లేదు రెండు చేతులు నొప్పిగా అనిపిస్తాయి.

## స్టొమక్ అల్సర్(అల్సర్ )కి ముఖ్యమైన కారణాలు!!

పుండు అనేది ఒక రకమైన పుండ్లు. ఈ పుండ్లు శరీరంలోని వివిధ భాగాలలో సంభవించవచ్చు. వారిలో ఎక్కువ మంది కడుపు, డ్యూడెనమ్, అన్నవాహిక మరియు నోటిలో పూతలని ఎదుర్కొంటారు.అల్సర్లు చాలా నొప్పి మరియు చికాకు కలిగిస్తాయి. ఇది కాకుండా, ఇది గొప్ప అసౌకర్యాన్ని కూడా కలిగిస్తుంది. ముఖ్యంగా కడుపులో పుండుకు చికిత్స చేయకుండా వదిలేస్తే, దాని ఫలితంగా వివిధ ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.



కడుపులో పుండు ఉంటే, వారు చికాకు, పొత్తికడుపు ఉబ్బరం, అప్పుడప్పుడు కడుపు నిండిన భావన, గుండెల్లో మంట, వికారంతో తీవ్రమైన కడుపు నొప్పిని అనుభవిస్తాడు. కడుపు ఖాళీగా ఉన్నా, కడుపు నొప్పి మరింత తీవ్రంగా ఉంటుంది. మరి, కడుపులో పుండు ఎందుకు వస్తుందో తెలుసా? అల్సర్ రావడానికి కొన్ని కారణాలు క్రింద విధంగా ఉన్నాయి.హెలికోబాక్టర్ పైలోరీ ఇన్ఫెక్షన్‌బాక్టీరియా కడుపు లేదా చిన్న ప్రేగు గోడలపై దాడి చేసినప్పుడు, అది అల్సర్లకు కారణమవుతుంది.

అయినప్పటికీ, ఈ బ్యాక్టీరియా కడుపు యొక్క రక్షిత లైనింగ్‌ను బలహీనపరుస్తుంది, ఇది పొట్టలోని యాసిడ్ ద్వారా కడుపు గోడను సులభంగా దెబ్బతీస్తుంది.నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్, సాధారణంగా నొప్పి నివారితులు అని పిలుస్తారు.

ఈ నొప్పి నివారణలు లేదా ఆస్పిరిన్, ఇబుప్రోఫెన్ మరియు న్యాప్రోక్సెన్ వంటి మాత్రలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు లైనింగ్‌కు చికాకు కలిగిస్తుంది మరియు అల్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి మీరు డాక్టర్ సలహా లేకుండా తరచుగా నొప్పి నివారణ మాత్రలు తీసుకుంటుంటే, ముందుగా వెంటనే ఆపండి. లేకుంటే అల్సర్ల వల్ల ఎక్కువ బాధపడతారు. ఆల్కహాల్ మరియు పొగ త్రాగేవారికి అల్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే అతిగా మద్యం సేవించడం, పొగతాగడం వల్ల పొట్ట, పేగుల గోడలు దెబ్బతినడంతోపాటు అల్సర్లు ఏర్పడతాయి. మీరు ఎక్కువగా ఆల్కహాల్ తాగినప్పుడు, అది కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. ధూమపానం జీర్ణవ్యవస్థకు రక్త ప్రవాహాన్ని కూడా తగ్గిస్తుంది, కడుపు పూతల నయం చేయడం కష్టతరం చేస్తుంది.

### మానసిక ఒత్తిడి

ఒత్తిడి ఒక వ్యక్తికి నేరుగా అల్సర్‌లను కలిగించదు. బదులుగా, ఇది కడుపులో జీర్ణ యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది అల్సర్‌లకు కారణమవుతుంది మరియు ఇప్పటికే ఉన్న అల్సర్‌లను మరింత తీవ్రతరం చేస్తుంది.



## క్యారెట్లు తినడం వల్ల లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు..!

క్యారెట్లుఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడతాయి. శరీరానికి అవసరమైన అనేక రకాల పోషకాలు ఇందులో లభిస్తాయి.క్యారెట్‌ని ఉపయోగించి అనేక రకాల వంటకాలను తయారు చేయవచ్చు. మీరు దీన్ని మీ ఆహారంలో కూరగాయలు, సలాడ్ లేదా తీపి రూపంలో కూడా చేర్చవచ్చు. క్యారెట్‌లో విటమిన్-ఎ, విటమిన్-సి, పొటాషియం, కాల్షియం, తదితర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. క్యారెట్ తినడం వల్ల కలిగే లెక్కలేనన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం.

### కంటి చూపు మెరుగుపడుతుంది

ఈరోజుల్లో తెరపై ఎక్కువ సమయం వెచ్చించడం వల్ల చిన్నవయసులోనే కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో క్యారెట్లను చేర్చుకోవాలి. ఎందుకంటే క్యారెట్‌లో ఉండే విటమిన్-ఎ, లైకోపీన్ కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ కళ్ళు చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంటాయి.బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్‌లు రెండూ కనిపిస్తాయి. దీన్ని తిన్న తర్వాత మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.

# జనసేన పొత్తుతో టీడీపీ సీనియర్ నేతలకు గండం...?



విశాల దృక్పథంతో ఆలోచించి పొత్తులు కుదుర్చుకోవాలని రాజకీయ పార్టీలు భావిస్తాయి.దాని వల్ల అధికారం దక్కుతుందని అనుకుంటాయి.కానీ పొత్తుల వల్ల చాలా మంది అదే బాధ లోలోపల టీడీపీ తమ్ముళ్లకు పట్టుకుంది అని అంటున్నారు. పార్టీ అధికారంలోకి రావాలి అన్నది తొలి డిమాండ్ అయినప్పటికీ ఆ అధికారంలో తామూ ఉండాలని, పంచుకోవాలని కోరిక ఉండడం అత్యంత సహజం. తమకి దక్కని అధికారాన్ని చూస్తూ సంతోషించడం అంటే ఎంతటి త్యాగధనులకో తప్ప సాధ్యం కాని విద్య. ఇదిలా ఉంటే జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తారు అన్నది ఒక చర్చ అయితే ఎక్కడ ఇస్తారు అన్నది మరో చర్చ.

జనసేన బలం బలగం ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విశాఖలో ఉన్నాయి. దీంతో ఇక్కడ సీట్లను ఆశిస్తున్న తమ్ముళ్లలో టెన్షన్ మొదలైంది. ముందుగా విశాఖ జిల్లా విషయానికి వస్తే జనసేన కోరే సీట్లు ఇవే అంటున్నారు. భీమునిపట్నం,విశాఖ ఉత్తరం, గాజువాక,పెందుర్తి,అనకాపల్లి,ఎలమంచిలి,చోడవరం అని వినిపిస్తోంది.ఇందులో ఒకటి రెండు తగ్గినా కచ్చితంగా అయిదు సీట్లకు తక్కువ కాకుండా జనసేన డిమాండ్ చేస్తుంది అంటున్నారు.గాజువాకలో అయితే టీడీపీ జిల్లా ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉన్నారు. ఇక మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విశాఖ ఉత్తరం సీటు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.ఆయన భీమిలీ కోరుతున్నారు.పెందుర్తి నుంచి మరో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కూడా ఈసారికి సర్దుకోవాల్సిందే అంటున్నారు.

నిన్నటి కథ వేరు ఇపుడు వేరు,చంద్రబాబు కష్టాలలో ఉన్న వేళ పవన్ అవుట్ రేట్ గా మద్దతు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కోరిన సీట్లు ఇవ్వడం తప్ప మరో మార్గం టీడీపీకి లేదు అంటున్నారు.దాంతో సీనియర్ నేతలు అయినా జాగా ఇచ్చి తప్పుకోవాల్సిందే అంటున్నారు.అలాగే అనకాపల్లిలో ఒక మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కూడా టికెట్ ఆశలు వదులుకోవాల్సిందే.చోడవరం కథ కూడా అంతే అంటున్నారు. విజయనగరం జిల్లా తీసుకుంటే గజపతినగరం,ఎస్ కోట,నెల్లిమర్ల సీట్లను జనసేన కోరుతోంది.దాంతో ఇక్కడ తమ్ముళ్ళకు నిరాశే అంటున్నారు.

శ్రీకాకుళంలో పాతపట్నం,శ్రీకాకుళం,ఎచ్చెర్ల సీట్లు జనసేనకు ఇవ్వాల్సిందే అని అంటున్నారు.ఎచ్చెర్లలో మాజీ మంత్రి కళా వెంకటరావు ఇక ఆశలు వదిలేసి జనసేనకు మద్దతు ఇవ్వాల్సిందే అని అంటున్నారు.ఇదే పరిస్థితి గోదావరి జిల్లాలలో ఉందిట.అక్కడ చాలా సీట్లు తమ్ముళ్ళకు గల్లంతు కాబోతున్నాని అంటున్నారు.మొత్తం 34 సీట్లకు గానొ పదిహేను సీట్ల దాకా జనసేనకు ఇవ్వవచ్చు అని అంటున్నారు.అంటే పెద్ద మొత్తంలో త్యాగధనులు టీడీపీ నుంచి రెడీగా ఉండాలన్న మాట.గుంటూరు జిల్లాలో చూస్తే తెనాలి సీటు నుంచి నాదెండ్ల మనోహర్ పోటీ ఖాయం. దాంతో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఖాళీ అవుతారని అంటున్నారు. అలాగే మరో రెండు సీట్లు ఇక్కడ జనసేన కోరుతోంది.క్రిష్ణా జిల్లాలో పశ్చిమ సీటుని ఆ పార్టీ ఆశిస్తోంది.దాంతో టీడీపీలో బుద్ధా వెంకన్న లాంటి వారికి షాకింగ్ పరిణామమే అంటున్నారు. గ్రేటర్ రాయలసీమలో అయితే కొంత టీడీపీ తమ్ముళ్ళకు టెన్షన్ తప్పినట్లే.టోటల్ గా జనసేనకు ముప్పై సీట్లు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు అన్న వార్తలు కూడా తమ్ముళ్ళను హడలకొడుతున్నాయట.ఏమో ఏమి జరుగుతుందో చూడాల్సిందే అంటున్నారు.

## ఎపిలో కిల్ డెవలప్‌మెంట్ పాలసీ

– జగన్ తీరుపై మండిపడ్డ పయ్యావుల

అనంతపురం,సెప్టెంబర్16 ఏపీలో జగన్‌రెడ్డి కిల్ డెవలప్‌మెంట్ పాలసీని అవలంబిస్తున్నారని తెలుగుదేశం సీనియర్ నేత పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఇమేజ్‌కు మరక అంటించాలనే ప్రయత్నంలో భాగంగానే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ నుంచి జగన్ సర్కార్ పరిశ్రమలను తరిమేసింది.సిమెన్స్, ఒరిజనల్ సిమెన్స్‌కు సంబంధం లేదని వైసీపీ నిరూపించాలి. చంద్రబాబు అరెస్ట్‌తో వేల మంది జీవితాలు తారుమారయ్యాయి.ఏపీ ప్రభుత్వం కోర్టుకు సైతం తప్పుడు సమాచారం ఇస్తోందని పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీతో జనసేన కలిస్తే.. నిప్పుకు గాలి తోడు అయినట్లేనని తెలుగుదేశం సీనియర్ నేత పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ..టీడీపీ, జనసేన కలసి పోటీ చేస్తే.. వైసీపీకి డిపాజిట్ రాదని ఆనేతలే ఒప్పుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో ఏపీలో వైసీపీకి డిపాజిట్లు గల్లంతు అవటం ఖాయం. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో వైసీపీ అరాచక పాలనను టీడీపీ ఎంపీలు ప్రస్తావిస్తారు. చంద్రబాబు అరెస్ట్ అంశాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. ఏపీ సర్కార్ పెట్టే కేసులకు టీడీపీ కార్యకర్తలే భయపడటం లేదు. తన ఓటమిని వైసీపీ నేతలు ఎన్నికలకు ముందే ఒప్పుకుంటున్నారని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యవహారంపై దుష్ప్రచారం

అమరావతి,సెప్టెంబర్16 స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యవహారంపై వైసీపీ ప్రభుత్వం సీఐడీ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. తెలుగుదేశం జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిమెన్స్ గ్లోబల్ సంస్థకు తెలియకుండానే.. సిమెన్స్ ఇండియా సంస్థతో ఒప్పందం అనేది అవాస్తవం. సిమెన్స్ ఇండియా సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, డిజైన్ టెక్ సంస్థలతో..

చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నాయి.ఒప్పందంలో సిమెన్స్ సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్.. సంతోష్ సావంత్ సంతకం పెట్టారు.సంతోష్ సావంత్ సంతకం పెట్టిన విషయాన్ని.. సీఐడీ, వైసీపీ ప్రభుత్వం

ఎందుకు దాస్తున్నాయి? అని ప్రశ్నించారు. నేడు తాను బయట పెట్టిన అంశాలపై చర్చకు వచ్చే దమ్ము, ధైర్యం సజ్జల, సీఐడీ చీఫ్ సంజయ్‌కు ఉందా అని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సవాల్ విసిరారు.

# టీడీపీ- జనసేన కూటమి

## ఒక బంతి... 42 వికెట్లు!



జనసేన అధినేత పవన్‌కల్యాణ్ టీడీపీతో పొత్తు పెట్టుకుంటామని ప్రకటించడంతో వైసీపీ నేతలు,ముఖ్యంగా వెయ్యి ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నారు .42 నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు తమ ప్రత్యర్థులపై వెయ్యి ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.2019లో వైసీపీ 151 నియోజకవర్గాల్లో గెలుపొందగా అందులో 42 చోట్ల వెయ్యి ఓట్ల మెజారిటీతో గెలుపొందింది .ఉదాహరణకు విజయవాడ సెంట్రల్‌లో వైసీపీ 25 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. ఉభయ గోదావరిజిల్లాలనుంచి శ్రీకాకుళం,విజయనగరం,కర్నూలు,నెల్లూరు జిల్లాల్లో వైసీపీ ఇదే మెజారిటీ సాధించింది.వీరిలో అత్యధికులు 500 ఓట్ల లోపు తేడాతో విజయం సాధించారు.కొందరు 500-1000 ఓట్ల మెజారిటీతో విజయాన్ని నమోదు చేసుకున్నారు.2019లో వైసీపీ, జనసేన,టీడీపీ మధ్య ముక్కోణపు పోరు. టీడీపీ,జనసేన మధ్య ఓట్లు చీలిపోవడంతో వైసీపీ లాభపడిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఇప్పుడు,టీడీపీ- జనసేన పొత్తును నిర్ధారించిన తర్వాత,ఓట్లు చీలిపోకపోవచ్చు,ఇది వైసీపీకి హానికరం అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇదే కారణంతో ప్రత్యర్థి పార్టీల పొత్తును వైసీపీ వ్యతిరేకిస్తోంది.2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలంటే వైసీపీ ఈ 42 నియోజకవర్గాలపై దృష్టి పెట్టాల్సి ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# చంద్రబాబు తర్వాత టిడిపిని నడిపించే నాయకుడు ఇతనేనా?



ఏపీ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తనయుడు, నారా లోకేష్ నాయకత్వానికి తగిన రాజకీయ పరిణతి సాధించారా? ఎత్తులు %--% పై ఎత్తులకు వేదికైనా ఏపీ పాలిటిక్స్ లో తన తండ్రి, టీడీపీ రథసారథి చంద్రబాబు తర్వాత పార్టీని నడిపించే చతురతను లోకేష్ సాధించారా? అంటే తాజాగా జరుగుతున్న పరిణామాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి.స్కిల్ ట్రైనింగ్ స్కాంలో నిందుతుడిగా పేర్కొంటూ చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన సంగతితెలిసిందే. ఈ ఎపిసోడ్ సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలు లోకేష్ లో పెరిగిన రాజకీయ చతురతను, కార్యదక్షత నైపుణ్యాన్ని స్పష్టం చేస్తున్నాయని పలువురు విశ్లేషిస్తున్నాను. చంద్రబాబు అరెస్టు సందర్భంగా తమ నిరసనను తెలిపిన వైఖరి, దీంతోపాటుగా శ్రేణులని సమీకరించిన తీరు, అనంతరం పార్టీ నేతలను సమన్వయం చేసుకున్న విధానం లోకేష్లో నాయకత్వ లక్షణాలను స్పష్టం చేశాయని అంటున్నారు. చంద్రబాబు అరెస్టు పట్ల ఇటు వ్యక్తిగతంగా తన వైఖరిని తెలియజేస్తూ అటు పార్టీ పరంగా టీడీపీ విధానాన్ని పేర్కొంటూ లోకేష్ విడుదల చేసిన లేఖ, అందులో ప్రస్తావించిన అంశాలు లోకేష్ తనకు తెలుగుదేశం పార్టీ పట్ల, పార్టీ కార్యకర్తల పట్ల, ఏపీలోని పరిణామాలు పట్ల ఎంత అవగాహన ఉందో తెలియజెప్పిందని పేర్కొంటున్నారు.

ఇక చంద్రబాబుని రాజమండ్రి సెంట్రల్ జైలు కి తరలించిన అనంతరం సైతం లోకేష్ పనితీరుతో పార్టీ నేతలను ఆకట్టుకున్నారని పేర్కొంటున్నారు. ఇటు కుటుంబపరంగా తన తల్లికి, అటు పార్టీపరంగా నేతలు, కార్యకర్తలందరికీ ధైర్యం చెప్పే విధంగా లోకేష్ నడుచుకున్నారని ఆ పరిణామాలను గమనిస్తే చెప్పవచ్చు. దీంతో పాటుగా తమ పార్టీతో సఖ్యత కొనసాగిస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో సమావేశం అవడం, రాజమండ్రి జైలుకు పవన్ కళ్యాణ్ వచ్చి సంఘీభావం తెలిపేలా సమన్వయం చేసుకోవడం పూర్తిగా లోకేష్ నాయకత్వంలోని నిర్ణయమని పేర్కొంటున్నారు. కీలకమైన పొత్తుల ప్రక్రియకు సంబంధించి ప్రకటన వెలువడేలా చేయడంలో లోకేష్ కీలక భూమిక పోషించారని విశ్లేషిస్తున్నారు. తన మామ బాలకృష్ణ కూడా వీటిలో భాగస్వామ్యం పంచుకున్నప్పటికీ అందులో కీలక పాత్ర పోషించింది లోకేష్ అని ఆయా పరిణామాలను గమనించిన వారు పేర్కొంటున్నారు.

రాజకీయం అరంగేట్రం చేసిన కొత్తలో చంద్రబాబు తర్వాత టిడిపిని నడిపించే నాయకుడు ఇతనేనా? అనే అనుమానం లోకేష్ కలిగించినప్పటికీ, తదుపరి ఆయన అడుగులు రాటుదేలేలా మార్చాయని అంటున్నారు. పార్టీలో చేపట్టిన కార్యక్రమాలు, మంత్రిగా %ఽ% ఎమ్మెల్సీగా గడించిన అనుభవం, ముఖ్యంగా ఇటీవలి వరకు నిర్వహించిన యువగళం పాదయాత్రతో ప్రజల్లో మమేకమైన తీరు ఆయన రాజకీయ కార్యదక్షత మెరుగుపడేందుకు దోహదపడ్డట్లు చెప్తునారు. ఈ అనుభవాలు చంద్రబాబు అరెస్టు అనంతర పరిణామాలలో వ్యక్తం అయ్యాయని విశ్లేషకులు పేర్కొన్నారు. తాజాగా లోకేష్ ఢిల్లీలో పర్యటించిన చంద్రబాబు అరెస్టు గురించి తెలియజెప్పిన విధానం లోకేష్ సందర్భోచిత చర్యలకు నిదర్శనమని విశ్లేషిస్తున్నారు. లోకేష్ ముందుకు సాగుతున్న తీరు తమ పార్టీని నడిపించేందుకు యువనేత తగు సామర్థ్యాన్ని సంపాదించారనే విషయాన్ని స్పష్టం చేస్తుందని టీడీపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యవహారంపై దుష్ప్రచారం

### టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి,సెప్టెంబర్16: స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యవహారంపై వైసీపీ ప్రభుత్వం సీఐడీ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. తెలుగుదేశం జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిమెన్స్ గ్లోబల్ సంస్థకు తెలియకుండానే.. సిమెన్స్ ఇండియా సంస్థతో ఒప్పందం అనేది అవాస్తవం. సిమెన్స్ ఇండియా సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, డిజైన్ టెక్ సంస్థలతో.. చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నాయి.ఒప్పందంలో సిమెన్స్ సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్.. సంతోష్ సావంత్ సంతకం పెట్టారు.సంతోష్ సావంత్ సంతకం పెట్టిన విషయాన్ని.. సీఐడీ, వైసీపీ ప్రభుత్వం ఎందుకు దాస్తున్నాయి? అని ప్రశ్నించారు. నేడు తాను బయట పెట్టిన అంశాలపై చర్చకు వచ్చే దమ్ము, ధైర్యం సజ్జల, సీఐడీ చీఫ్ సంజయ్‌కు ఉందా అని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సవాల్ విసిరారు.

# బాబు అరెస్ట్‌పై బీజేపీ ఎందుకు మౌనంగా ఉంది?



టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై బీజేపీ అధిష్టానం మౌనం దాల్చింది. అయితే,బాబును అరెస్టు చెయ్యాలిజగన్ కోరికకు బీజేపీ నేతలు సహకరిస్తున్నారనే బలమైన అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.ఇదంతా టీడీపీని నిర్వీర్యం చేసి చంద్రబాబును పక్కన పెట్టే ప్రయత్నమని పలువురు భావిస్తున్నారు.బాబుకు దూరం కావడమే బీజేపీ ప్రస్తుత వ్యూహంగా కనిపిస్తోంది.బీజేపీతో స్నేహ హస్తం చాచిన చంద్రబాబు,కూటమిపై విమర్శలు చేయడం మానుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జనసేన,బిజెపి కూటమి భాగస్వామి అయిన పవన్ కళ్యాణ్ పదేపదే సిబిఎన్‌కి తన మద్దతును ప్రకటించారు.ఇది చంద్రబాబు కి పవన్ కళ్యాణ్ మద్దతు బిజెపి ఆదేశాలకు అనుగుణంగా ఉందా అనే ప్రశ్నలను లేవనెత్తుతుంది.చంద్రబాబు అరెస్ట్‌పై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంద్రేశ్వరి తప్ప,రాష్ట్ర లేదా కేంద్ర నాయకులు ఎవరూ గణనీయమైన వ్యాఖ్యలు చేయలేదు. చంద్రబాబు చట్టపరమైన కేసులను ఎదుర్కొంటూనే ఉంటే,తదుపరి అరెస్టులతో టిడిపి మరింత బలహీనపడితే,బిజెపి వ్యూహం దాని స్థానంలోనే ఉండవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి పెద్దగా నష్టం లేకపోయినా,చంద్రబాబు అరెస్టు తెలంగాణలో బీజేపీ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

# చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు?



మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం సందర్భంగా జగన్ పలు వ్యాఖ్యలు చేశారు.అయితే,చంద్రబాబు అరెస్టు,టీడీపీ-జనసేన కూటమి,రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలతో సహా రాజకీయ విషయాలను ప్రస్తావించకుండా ఆయన తప్పించుకున్నారు.రాజకీయ అంశాలపై ఈ మౌనం జగన్ వైఖరిపై ఊహాగానాలకు,ప్రశ్నలకు దారితీసింది.ఈ రాజకీయ అంశాలను ప్రస్తావించేందుకు జగన్ భయపడుతున్నారా లేక ఆయన చేసే ఏవైనా వ్యాఖ్యలు బెడిసికొడతాయో లేదోనని జనం ఆలోచిస్తున్నారు.ఈ విషయాలపై మౌనం వహించడం ఆయన సొంత పార్టీలోని నాయకులను ఆందోళనకు గురిచేస్తోంది,ఎందుకంటే ఈ సమస్యలను పరిష్కరించడంలో జగన్ మరింత చురుకుగా ఉండాలని వారు భావిస్తున్నారు.చంద్రబాబు అరెస్టుతో సహా జగన్ చర్యలు రాజకీయ పరిణామాలపై ఆయనను భయాందోళనకు గురిచేశాయనే అభిప్రాయం కొందరిలో ఉంది.ఈ చర్యలు 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీని ఎలా ప్రభావితం చేస్తాయనే దానితో సహా,ఈ చర్యల యొక్క పరిణామాల కారణంగా జగన్ సంకోచించవచ్చని కొందరు సూచిస్తున్నారు.టీడీపీతో పొత్తుపై పవన్ కల్యాణ్ అనూహ్య ప్రకటన చేయడంతో రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి.ఈ చర్య తన రాజకీయ స్థితిపై నమ్మకంతో ఉన్న వైఎస్సార్సీపీ సహా చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది.

పవన్ టీడీపీతో జతకట్టకుండా ఉండేందుకు వ్యూహాలు,రాబోయే ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేసే అవకాశాలపై వైఎస్సార్సీపీ నేతలు చర్చలు జరుపుతున్నారు.ప్రతిపక్ష నేత,పార్టీ అధ్యక్షుడి అరెస్టుపై ముఖ్యమంత్రి వివరణ అవసరం లేదా అని చాలా మంది ప్రజలు ఆలోచిస్తున్నారు.ఇప్పటికే వారం రోజులుగా జైలులో ఉన్న చంద్రబాబుకు ఇది మరింత గందరగోళాన్ని,సానుభూతిని కలిగిస్తోంది.మొత్తమ్మీద,ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొనడంతోపాటు కీలక అంశాలపై జగన్ మౌనం వహించడం ఆయన రాజకీయ వ్యూహం,భవిష్యత్తు ఎత్తుగడలపై ఊహాగానాలు,ప్రశ్నలకు దారితీసింది.

# టిడిపి,జనసేనల పొత్తుతో వైసిపిలో వణుకు

– పిచ్చెక్కినట్టు మాట్లాడుతున్న సీఎం జగన్ ,మంత్రులు

– రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి,సెప్టెంబర్16 నిడదవోలు సభలో టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ‘రాజమండ్రి సెంట్రల్ జైలుకెళ్లి పవన్ చంద్రబాబును పరామర్శిస్తే వైసీపీ నేతల ప్యాంటు తడిచిపోయింది. పవన్ పొత్తు ప్రకటన చేయగానే సీఎం జగన్ , మంత్రులు పిచ్చెక్కినట్టు మాట్లాడుతున్నారు. పొత్తు ప్రకటన తర్వాత వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదు. పవన్‌తో టీడీపీ పొత్తు ఖరారయ్యాక వైసీపీ నేతలు పోటీకి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. ‘స్కిల్ డెవలప్‌మెంట్ ఒప్పందం ఫేక్ అగ్రిమెంట్ అని సీఎం జగన్ ఎలా అంటారు..?, మా దగ్గర అగ్రిమెంట్ కుదుర్చుకున్న డాక్యుమెంట్ ఉంది.. అవసరమైతే జగన్‌కు పంపుతాం. చంద్రబాబు 13 చోట్ల సంతకాలు పెట్టారని ఏదో అంటున్నారు. కేబినెట్ మీటింగ్ వెళ్లేటప్పుడు రిజిస్టర్‌లో సంతకం చేసినా తప్పు అనేలా ఉన్నారు. సీఎం, మంత్రుల సంతకం లేకుండా ్గ÷ళ్లు ఉంటాయా..? గతంలో మంత్రులుగా పని చేసిన బొత్స, ధర్మాన వంటి వారు ఇప్పుడు కేబినెట్‌లో కూడా ఉన్నారు.. సంతకాలు పెడతారో లేదో తెలీదా..? తన మీద ఉన్న కేసులకు జగన్ సమాధానం చెప్పగలరా..?, మేం స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన వివరాలన్నీ ఆధారాలతో సహా వెబ్‌సైట్ రూపొందించాం. స్కిల్ కేసులో జగన్‌తో చర్చకు సిద్ధమని లోకేష్ సవాల్ విసిరారు.. సీఎం సిద్ధమా..?, ప్రస్తుతం లోకేష్ ఢిల్లీలో ఉన్నారు.. స్పెషల్గ ÷÷-లట్ నీకేం కొత్త కాదుగా..ఇప్పుడు స్కిల్ కేసులో అధికారులకేం సంబంధం అంటారేంటని అచ్చెన్నాయుడు నిలదీశారు.

# జల వనరులు కలుషితం కాకుండా మట్టి గణపతులను పూజించాలి

- వినాయక చవితిని ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ లింగ్యానాయక్







వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 16 జనవాహిని ప్రతినిధి :- జల వనరులు, చెరువుల నీరు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులానే పూజించాలని జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ లు సంయుక్తంగా పేర్కొన్నారు.వినాయక చవితిని పురస్కరించుకుని శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ లు అధికారులకు వారి సిబ్బందికి మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వినాయక చవితిని శ్రద్ధగా భక్తిశ్రద్ధలతో పూజించి, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను 9 రోజుల తర్వాత నిమజ్జనం చేస్తూ ఉంటామని, దీనివల్ల జల వనరులు చెరువులు కాలుష్య బారిన

పడి వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. సహజంగా మట్టితో చేసిన గణపతులను వినియోగిస్తే దుష్ప్రభావాలు పడకుండా ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు.తమతో పాటు తమ ఇరుగు పొరుగు కుటుంబంలోని సభ్యులందరూ కూడా మట్టి గణపతి విగ్రహాలు వినియోగించేలా అందరికీ ప్రేరేపించాలని అన్నారు. కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో ఈరోజు పట్టణంలో రెండు వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టి గణపతులనే నెలకోల్పు కోవాలి అనే సందేశం గల గోడపత్రికను అధికారులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ పర్యావరణ ఇంజనీర్ వెంకట నర్సు, జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# విలేకర్ సోదరులను పరామర్శించిన బుద్ధరాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని వార్త ప్రతినిధి :- కొంపెల్లి చిన్న లక్ష్మీ దశదినకర్మలకు రూ.5వేల నగదు, 50 కేజీ ల బియ్యం వితరణ అందజేసిన బిఆర్ఎస్ నాయకులు బుద్ధరాజు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం తోగ్గూడం పంచాయతీ గోపాలరావుపేట గ్రామానికి చెందిన కొంపెల్లి చిన్న లక్ష్మి అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఊకే బుద్ధరాజు శనివారం

రాత్రి పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సూచనల మేరకు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సూచనల లక్ష్మి కుటుంబ సభ్యులు, పినపాక మండలానికి చెందిన విలేకరి సోదరులు కొంపెల్లి చిన్న నాగేశ్వరరావు గౌడ్, కొంపెల్లి సంతోష్ గౌడ్ ని పరమర్శించారు.ఈ సందర్భంగా రూ 5వేల నగదు,50 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తోగూడెం ఎంపీటీసీ చింతపంటి సత్యం, ఉప సర్పంచ్ బుసి శ్రీనివాసరావు, మన్యం న్యూస్ ఆర్ఎం కొత్త దామోదర్ గౌడ్, వల్లభనేని రమణ తమ్మిశెట్టి రఘు సూర్య కొయ్యడా రాము చిర్ర వెంకన్న గౌడ్ ,కొంపెల్లి మల్లేష్ గౌడ్, జలగం అశోక్ గౌడ్, చిర్ర కుమార్ గౌడ్, ఊడుగుల రామచంద్రు, ఉమ బ్రహ్మం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహనా కార్యక్రమం





పెద్ద పెండియాల్ జనవాహిని న్యూస్ ప్రతినిధి అభిలాష్ చారీ :- పెండియాల్ లోని డి.పి.ఎస్ పాఠశాలలో ఆధునిక కాలం లో విచ్చలవిడి గా పెరిగిపోతున్న సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన బి.కిరణ్ కుమార్ మరియు బి.దినేష్ నేటి కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో , దాని పట్ల అప్రమత్తంగా ఉండడం కూడా అంతే అవసరమని, లేకుంటే దానివల్ల జరిగే దుష్పరిణామాలు ఎలా ఉంటాయో చక్కని ఉపమానాలతో వివరించారు. సైబర్ మోసాలకు గురికాకుండా తగు జాగ్రతలను చెబుతూ, అనుకోకుండా ఎవరైనా ఇటువంటి మోసానికి గురైనప్పుడు తీసుకోవలసిన చర్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థులకు ఇంత అమూల్యమైన సమాచారాన్ని అందించినందుకు బి.కిరణ్ కుమార్ మరియు బి.దినేష్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పిళ్ళై మంజుమోల్ శివశంకర్ , మరియు ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ శ్రీమతి చల్లా సుజాత-నారాయణ రెడ్డి







పెద్దపల్లి మంథని జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- మలహార్ రావు మండలం రుద్రారం గ్రామ వాస్తవ్యులు సంగెం రాము తల్లి నర్సమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన

గూడూరు రాజేశ్వర్ రావు ఇటీవలే మరణించగా ఈ రోజు వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కమ్మరి సూరమ్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ "మీ అందరి భద్రతే మా లక్ష్యం"

- మహిళకు అండగా రామగిరి పోలీస్ భరోసా.
-ప్రయాణికుల, మహిళ భద్రత కొరకు "అభయ అప్లికేషన్"
- ఈ విధానం ద్వారా రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ -
- స్టేషన్ పరిధిలోగల 100 ఆటోలకు క్యూ ఆర్ కోడ్/యూనిక్ నెంబర్





పెద్దపల్లి రామగిరి జనవాహిని రిపోర్టర్ అల్లేపూ రమేష్ :- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో గల రామగిరి మండలం శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా మహిళల రక్షణకై రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో, రాత్రి పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు, క్యాబ్లో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ 'మీ భద్రతే మా లక్ష్యం' అనే నినాదం తో "అభయ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అట్టి కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామగిరి మండల పరిధిలోగల ఆటోలకు మంథని సీఐ జి సతీష్ ఆధ్వర్యంలో రామగిరి మండలం అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ /యూనిక్ నెంబర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈరోజు మంథని సి ఆర్ జి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో క్యూఆర్ కోడ్ ను అమర్చుకోవాలని తెలిపారు.

# క్యూఆర్ కోడ్/యూనిక్ నెంబర్ ఇవ్వడం వలన ఉపయోగాలు

1.%ఖ.=. జశీఙవ% (క్విక్ రెస్పాన్స్) విధానంలో ఆటో యజమాని/డ్రైవర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయి.
2.ఆ వాహనం యొక్క పూర్తి వివరాలు స్థానిక పోలిస్ స్టేషన్ కి మరియు కమాండ్ కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయబడి ఉంటాయి.
3.ఆటో లో డ్రైవర్ కి వెనుక భాగంలో క్యూ ఆర్ కోడ్/యూనిక్ నెంబర్ బోర్డు అమర్చడం జరుగుతుంది.
స్మార్ట్ ఫోన్ ఉన్న వారు క్యూ ఆర్ కోడ్ స్కానర్ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకోవాలి. వాహనం ఎక్కే ముందు ప్రయాణికులు డిజిటల్ బోర్డ్ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేయగానే ఆటో యజమాని/డ్రైవర్ యొక్క వివరాలు రావడం జరుగుతుంది.
4.ఇందులో అత్యవసర కాల్/టెక్స్ట్ మెసేజ్ పంపడం, ట్రేస్ మై లొకేషన్, , ఎమర్జెన్సీ కంప్లైంట్, రేటింగ్ అంశాలు ఉంటాయి.
5.ప్రయాణికులకు ఆపద సంభవిస్తుంది అనుకునే సమయంలో కాల్ చేస్తే కమాండ్ కంట్రోల్ రూమ్ కి మరియు స్థానిక పోలీస్ స్టేషన్ కి వారి లైవ్ లోకేషన్ మరియు సమాచారం వెళుతుంది.
6.వెంటనే స్థానిక పోలీసులు అప్రమత్తమై ఆపదలో ఉన్న వారిని రక్షించడం జరుగుతుంది.
7. మద్యం సేవించి వాహనం నడిపిన, రాష్ డ్రైవింగ్ చేసిన, ప్రయాణికులతో దురుసుగా, అసభ్యకరంగా ప్రవర్తించిన, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్మోకింగ్ చేస్తూ వాహనం నడిపిన, రాంగ్ రూట్ లోడ్రైవింగ్ చేసిన, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొనిన, అనుమానస్పదంగా వ్యవహరించిన ఆకతాయి డ్రైవర్ల ఆటకట్టించవచ్చును.
8.ప్రయాణీకులు వారి వస్తువులను వాహనంలో మరిచిపోయిన ఈ విధానం ద్వారా సులభంగా తెలుసుకోవచ్చును.ఈ కార్యక్రమంలో మంథని సిఐ జి సతీష్, రామగిరి ఎస్సై కటిక రవి ప్రసాద్ మరియు రామగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖలిస్థానీ చిచ్చు!

ఢిల్లీ: ఖలిస్థానీ సానుభూతిపరుల ఆగడాలతో భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన జీ20 సదస్సు తర్వాత ఇవి మరింత తీవ్రమయ్యాయి.ఫలితంగా ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలకు బ్రేక్ పడింది. రాజకీయ విభేదాలు పరిష్కారమైన తర్వాతే ఈ చర్చలను పునఃప్రారంభిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది. 'కెనడాలో చోటుచేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఢిల్లీ వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అందువల్ల ఆ రాజకీయ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు వాణిజ్య చర్చలను నిలిపేస్తున్నాం. అయితే ఇది తాత్కాలికమే.

# బేరం కుదిరితేనే... ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు

- సీఎం కార్యాలయం అవినీతిమయం
- కాంట్రాక్టర్ల కోసమే ప్రగతి భవన్
- 25 కోట్ల డీల్ కుదిరించుకున్న పైలెట్
- అవసరం వచ్చినప్పుడు అవినీతి ఆధారాలతో నిరూపిస్తా...
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్య



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 16 జనవాహిని ప్రతినిధి :- రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడానికి లంచం ఇవ్వనిదే పని జరగదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు ఆయన వికారాబాద్ పట్టణ కేంద్రంలో గత 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి హెల్పర్లకు సంఘీభావం తెలియజేశారు అనంతరం తాండూర్ మర్పల్లి మండలాల్లో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల నుంచి మామూలు ముట్ట చెప్పనిదే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పని జరగదని పరోక్షంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి సంకేతాలు ఇస్తారని ఆయన ఆరోపించారు గత 17 రోజులుగా అంగన్వాడి హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రతి హెల్పర్ ఎంతో కొంత పోగు చేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి అప్పజెప్పితే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారని ఆరోపించారు మూడు లక్షల కోట్ల బడ్జెట్ అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం 500 కోట్ల నిధులు కేటాయిస్తే అంగన్వాడీ హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించవచ్చునని అభిప్రాయపడ్డారు తెలంగాణ సర్కార్ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు తెలంగాణ యువత చదివితే మేధావులుగా మారతారని శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని వారు ఎదిగితే తమ మాట చెల్లుబాటు కాదని కుట్రతో తెలంగాణ సర్కార్ విద్యాభివృద్ధి కోసం నిధులు కేటాయించడం లేదని అన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ తాను మేధవని చెప్పుకుంటారని యువతను మేధావులుగా తయారు చేస్తేనే మేధావి అవుతారని వారిని విస్మరిస్తే సీఎం కేసీఆర్ మేధావి ఎలా అయితారు అని ఆయన ప్రశ్నించారు తెలంగాణలో విద్యావంతులు తయారు చేస్తే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మేధావుల పాలన జరగడంలేదని మేధావులను అణిచివేసే విధానం కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు సుపరిపాలన కోసం నిర్మించుకున్న ప్రగతి భవన్ కాంట్రాక్టర్ల కమిషన్ భవనగా మారిందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 70 మంది కాంట్రాక్టర్ల జేబులోకి రాష్ట్ర బడ్జెట్ అంత చేరుతుందని ఆయన ఆరోపించారు గతంలో బీసీ వెల్ఫేర్ లో రహస్య జీవో అమలుచేసి ఉద్యోగులుగా గుర్తించాలని ఆరోపించారు తాండూర్ లో ఎన్నో వనరులు ఉన్నాయని వ్యాపార పరంగా ప్రభుత్వం తాండూరును అభివృద్ధి చేయలేకపోతుందని ఆయన విమర్శించారు ప్రభుత్వానికి కోట్లాది రాబడి వచ్చే నాపరాతి  సుద్ధ పరిశ్రమలను పట్టించుకోలేదని అన్నారు తాండూర్ నుంచి



ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు తాండూర్ కు మెడికల్ కాలేజ్ రావాల్సి ఉందని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీని పట్టించుకోకుండా చేవెళ్లలో తన సొంత మెడికల్ కాలేజీని అభివృద్ధి చేసుకున్నారని ఆరోపించారు తాండూరు డ్రగ్స్ హబ్ గా తయారవుతున్న ఇక్కడి పోలీసులకు చీమకుట్టినట్లు లేదని ఆయన ఆరోపించారు దక్షిణ భారతదేశంలోనే కందిపప్పు ప్రసిద్ధి అని ఇప్పటికీ తాండూర్ కు కందిబోడు రాకపోవడం దురదృష్టకరమైన అన్నారు వికారాబాద్ తాండూర్ పరిగి రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని ప్రజలు నరకయాతన పడుతున్నారని అన్నారు తాండూర్ మైనింగ్ ద్వారా వచ్చిన నిధులు గజ్వాల్ సిద్దిపేట ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడానికి నిధులు వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తాండూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు సిద్దిపేటకు రింగ్రోడ్ అవసరం లేకున్నా కేసీఆర్ ఫామ్ హౌస్ అభివృద్ధి కోసం కొంత పోచమ్మ ప్రాజెక్టును అభివృద్ధి చేశారని ఆరోపించారు తాండూర్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు కోసం 25 కోట్లతో డీల్ కుదిరించుకున్నారని ఆయన ఆరోపించారు ఈ వ్యవహారమంతా మొయినాబాద్ ఫామ్హౌస్ నుంచి జరిగిందని ఆరోపించారు ఈ డీల్ కు సంబంధించి ఆడియో లీకైన పార్టీ పరువు పోతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ కలిసి ప్రగతి భవన్ లో ఐదు రోజులపాటు సమాలోచనలు చేసిన అనంతరం వారిని మునుగోడు ఎన్నికల వేదికపైకి తీసుకువచ్చారని ఆరోపించారు బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ సమన్యాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ పోటీ చేస్తుందని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.



# పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవం.. ఎన్నికల ఎత్తుగడ...!

- ఫామ్ హౌస్ చుట్టూ భూముల విలువ పెంపుకోసమే ప్రాజెక్ట్

- 30 వేల ఎకరాల  ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములు గుంజుకుండ్రు

- వచ్చే ఎన్నికల్లో సిర్పూర్ నుంచి పోటీ చేస్తా.... - బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 16 జనవాహిని న్యూస్): తెలంగాణలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని  పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును అసంపూర్తిగా ఉన్న హడావుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు ప్రజలను తప్పుదారి పట్టించి రాజకీయంగా లబ్ది పొందడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎత్తుగడని ఆయన వ్యాఖ్యానించారు శనివారం మర్పల్లి మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు వికారాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి తలారి రాజు మండల బీఎస్పీ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందడానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి వికారాబాద్ జిల్లాలో లబ్ది పొందడానికి ఎత్తుగడవేశారని ఆరోపించారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న భూమి విలువ పెంచుకోవడానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు రీ డిజైన్ చేసి సాగునీరు తరలిస్తున్నారని అన్నారు 2015 సంవత్సరంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని అన్నారు ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సాగునీటి వనరులు లేక ఎడారిగా మారిందని అన్నారు దక్షిణ తెలంగాణ ప్రాంతానికి నీటి వనరు లేక బిడు భూములుగా మారాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని అన్నారు పాలమూరు



రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభిస్తే పాఠశాలలకు సెలవులు ఎందుకు ప్రకటించాలని ప్రశ్నించారు ఈ ప్రాంతాల్లో ఉన్న బస్సులన్నీ ఆ కార్యక్రమానికి తరలించిన కారణంగా విద్యార్థులకు ఇబ్బంది జరుగుతుందని ప్రభుత్వం సెలవు ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు ఎస్సీ ఎస్టీ కేటాయించిన 30 వేల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుందని అన్నారు ఆ భూములను ఇతరుల కట్టుబెట్టి ప్రభుత్వం కోట్లాది రూపాయలను సొమ్ము చేస్తుందని ఆయన ఆరోపించారు రాష్ట్రంలో ప్రశ్నపత్రాలు లీకేజ్ జరిగిన విద్యాశాఖ మంత్రి  ఎందుకు రాజీనామా చేయలేదని ఆయన ప్రశ్నించారు మద్యం అమ్మకాలు ద్వారా ప్రభుత్వానికి 43 వేల కోట్లు వచ్చాయని అన్నారు ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబాన్ని బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 119 స్థానాల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మట్టి వినాయక విగ్రహాల పంపిణి పెద్దపల్లి రామగిరి





జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్

వినాయకచవితి పార్వదినని పురస్కరించుకొని పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలను ఏర్ జి– 3 ఏరియా జనరల్ మేనేజర్ ఈ. సుధాకర రావు జిఎం ఆఫీస్ సిబందికి అందజేశారు. కాలుష్య నీయంత్రనా మండలి వారు తయారు చేసిన విగ్రహాలను, సేవ సమితి వారు తయారు చేసిన విగ్రహాలని ఈ సందర్భంగా పంపిణి చేశారు. అలాగే సోమవారం నాడు సుమారు 500 విగ్రహాలను కాలనీ వాసులకు ఉచితంగా పంపిణి చేయనున్నారు. ఈ సందర్భంగా జిఎం ఉద్యోగులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగులు మట్టి విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరన్మెంట్ అధికారి శ్రీ రాజా రెడ్డి సివిల్ ది జి ఎం శ్రీ పద్మరాజు, ఏఎస్ఐ వెంకట రమణ , పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి , క్వాలిటీ అధికారి సత్యనారాయణ గ ఐ టి మేనేజర్ శ్రీమతి రాజేశ్వరి ,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ పి.ఆనంద్ మాదిగ



వికారాబాద్ సెప్టెంబర్ 16
వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ బి ఆనంద్ మాదిగ దళిత రత్న అవార్డు గ్రహీత రాజలింగం లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎంఎస్పీ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ26న చేవెళ్లలో జరిగిన దళిత గిరిజన డిక్లరేషన్ ను స్వాగతిస్తున్నామని మహాజన సోషలిస్ట్ పార్టీ ( ఎం ఎస్ పి ) జిఎంఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ పి ఆనంద్ మాదిగ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సిడబ్ల్యుసి లో చేర్చాలని కోరారు. ఈనెల 18 నుండి జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు నిరాహార దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ ఎంఎస్పీ తాండూర్ ఇంచార్జ్ నర్సింలు ప్రభాకర్ ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లా శివ మాదిగ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఎస్ రాజు మల్లేశం మాదిగ సుభాష్ మాదిగ మహేందర్ మాదిగ కృష్ణా మాదిగ స్వామి దాస్ మాదిగ వాసు మాదిగ నర్సింగ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# విజయభేరి బహిరంగ సభను భారీ సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలి



వికారాబాద్ జిల్లా స్టాపర్ సెప్టెంబర్ 16
నేడు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరగబోయే విజయభేరి బహిరంగ సభను భారీ సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలోని సిడబ్ల్యుసి సమావేశాలు విజయ భేరి బహిరంగ సభ జరుగను న్నందున ముఖ్యమంత్రి కేసీఆర్ నిద్ర హారాలు మానాల్సిన పరిస్థితి ఎదురైం దన్నారు విజయభేరి సభ ద్వారా తెలంగా ణరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైం దని ఆయన అన్నారు ఆదివారం జరిగే విజయబెరీ భారీ బహిరంగ సభకు తెలంగాణ తల్లి సోనియా గాంధీ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మల్లికార్జున కరిగే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన సూచించారు

# నేడు జరిగే సోనియా గాంధీ సభకు వేలాదిగా తరలి రండి...!

## టీపీసీసీ డెలిగేట్ మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్



భువనగిరి టౌన్ /తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరుదశబ్దాలు చిరకాల వాంఛ అయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసి ప్రజల ఆకా ంక్షలను నెరవేర్చిన తెల ంగాణ తల్లి సోనియా గాంధీ తొలిసారిగా హైదరాబాద్ లోని తుక్కుగూడ లో లక్షలాది మందితో నిర్వహించే భారీ బహిరంగ సభకు విచ్చేయుచున్న సోనియా గాంధీ సభను విజయవంతం చేయాలని పి సి సి డెలిగేట్ మెంబర్తంగేళ్లపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో తంగేళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకమైన సిడబ్ల్యుసి రెండు రోజులు నిర్వహించే సమావేశానికి యావత్ భారతదేశంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాల ప్రముఖులు,జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ఖార్గే, ప్రియాంక గాంధీలు పాల్గొన్నారని, హైదరాబాద్ సి డబ్ల్యూ సి సమావేశం దేశ చరిత్రలో నిలిచి పోనున్నదనిన్నారు. నేటి సాయంత్రం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడి , రాష్ట్రంలో కొత్త శకానికి నాంది పలకనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సోనియా గాంధీ ఈ దేశ ప్రజలందరిని అభివృద్ధివైపు నడిపే సరికొత్త అధ్యాయానికి భారీ బహిరంగ సభ వేదిక కానున్నదని అన్నారు. దేశ ప్రజల సమున్నత భవిష్యత్తు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం పరిఢవిల్లేలా కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా భారీ బహిరంగ సభతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడుగు, బలహీన, వర్గాల పేదల, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలతోపాటు కార్మిక కర్షక ఉద్యోగ వర్గాలకు సంక్షేమం అభివృద్ధి కొరకు గ్యారంటీ పథకాలను ప్రకటించనున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దశా దిశా నిర్దేశించనున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సోనియా గాంధీ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హరితహారం మరియు క్రీడా ప్రాంగణాలపై సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో



ఆత్మకూర్ మండలంలోనీ మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది..ఈ సమావేశం లో ఎంపీడీఓ బి యాదగిరి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో హరితహారం లో నాటిన మొక్కలను సమరక్షణ చర్యలు చెప్పటాలని ఆదేశించారు గ్రామాలలో క్రీడా ప్రాంగణం లను ఆటల ఆడటానికి అనువుగా చేయించాలని ఆదేశించారు పారిశుధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు..ఈ సమావేశం లో ఎంపిఓ పద్మావతి , ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా శ్రావణ మాస ముగింపు ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా స్టాపర్ సెప్టెంబర్ 16 /
ఎల్లకొండ గ్రామంలో ఉన్నటువంటి పార్వతి పరమేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణ మాస ముగింపు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పురోహితులుపంచ క్షేత్రాలలో ఒకటైనటువంటి భైరవ క్షేత్రం
శ్రీ ఎల్లకొండ మహా క్షేత్రం .అట్టి మహిమాన్వితమైన క్షేత్రంలో స్వయంగా వెలిసినటువంటి శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి స్వయంభు శివలింగముగా మనందరికీ దర్శనమిస్తూ, పార్వతీ సమీతుడై ,కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై ,ఎల్లకొండ గ్రామ ఇలవేలుపై ,ప్రాచీన ఇతిహాసం కలిగిన క్షేత్రముగా ప్రసిద్ధి చెందినది .తాళపత్ర గ్రంథాలలో లిఖించబడినటువంటి క్షేత్ర మహత్యాన్ని మరియు మంగళ హారతులు భజన కీర్తనలను వెలికి తీసి రెండు దశాబ్దాల పూర్వము పుస్తక రూపంలో ముద్రించబడింది ,కానీ ఆ పుస్తకాలు అందుబాటులో లేనందున ,ప్రతి ఒక్కరికి ఆ పుస్తకాలు అందుబాటులో తీసుకురావాలని చెప్పేసి ,ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి .
ారి తండ్రిగారైన స్వర్గీయ పట్లోళ్ల బస్వా రెడ్డి మాజీ సర్పంచ్ ఎల్లకొండ జ్ఞాపకార్థం ,ఎల్లకొండ క్షేత్ర మహత్యం అనే పుస్తకాన్ని పునః ముద్రణ చేయించినారు ,అట్టి పుస్తకాన్ని శ్రావణ మాస పరిసమాప్తి విశేష పూజ మహోత్సవ సందర్భంగా పుస్తకావిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ,తదుపరి రుద్రస్వాహకార యాగం ,తదుపరి పూర్ణాహుతి , మధ్యాహ్నం నిమిషములకు "శ్రీ ఎల్లకొండ క్షేత్ర మహత్యం" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భరత్ రెడ్డి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎల్లా కొండ గ్రామ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి పూర్ణచందర్ రావు శ్రీశైలం స్వామి చంద్రమౌళి ఆనంద స్వామి సంతోష్ కుమార్ శివప్రసాద్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లోకి చేరిన తెలంగాణ ఉద్యమకారుడు

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన మాజీ జడ్పీటిసి



యాదగిరిగుట్ట సెప్టెంబర్ 16
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల తెలంగాణ ఉద్యమకారుడు మాజీ జడ్పీటిసి మర్రి కృష్ణా రెడ్డి యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.వీరితోపాటు పాటు బొమ్మలరామారం మండలం నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా పక్షం ఎవరూ MSF రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్



చేవెళ్ల డివిజన్ 16 సెప్టెంబర్ జరిగిన సమావేశంలో %మీాఖీ% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మా విద్యార్థుల పై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు, పార్టీ భవనాల నిర్మాణానికి స్థలాలు ఉంటాయి కానీ విద్యాలయ నిర్మాణానికి స్థలాలు కేటాయించి భవనాలను నిర్మించాలని, భవనాలు లేక డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు షిఫ్ట్ ల వారీగా చదువుతున్నరాని,ఆ కళాశాలలో కనీస మౌలిక వసతులు కూడా లేవని(బాత్ రూమ్స్, వాటర్, ఫ్యాన్,లైట్ కూడా లేవని, మరికొన్ని కళాశాలలో పరిశుభ్రత పాటించక పాములు కళాశాల ప్రాంగణంలోకి,తరగతి గదులలోకి కూడా వస్తున్నాయని అన్నారు.సరైన సమయంలో ఫీజు రియంబార్సిమెంట్ రావడం లేదని దీంతో పై చదువులు చదవడానికి అడ్డంకులు ఎదురౌతున్నాయని ఆయన మండిపడ్డారు. మా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని భానుప్రసాద్ అన్నారు.

# జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పుట్టపాకలో రెండు రోజుల నుండి మధ్యాహ్న భోజనం పెట్టలేదని విద్యార్థుల ధర్నా



సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ ఆర్భి రాములు. /
....... మండలం లోని పుటపాక గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థులకు గత రెండు రోజులుగా మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం చెబుతున్న తీరు ఉచిత విద్య నాణ్యమైన అన్నాన్ని ఇస్తున్నానని చెప్పుతున్న ప్రభుత్వం కనీసం ఆకలి కేకలతో ఉన్న విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విద్యార్థులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి విద్యార్థులకు సరిపడేటువంటి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసి ఆహార పథకాన్ని మధ్యాహ్న భోజన కింద రోజువారిగా పాటించి అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# మాజీ సర్పంచ్ పై హత్యాయత్నం దాడి



నాంపల్లి.... సెప్టెంబర్ 16 . నాంపల్లి మండలం లోని చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ . బుశిపాక సంజీవ పై అదే గ్రామానికి చెందిన వ్యక్తి గొడ్డలితో.దాడి చేయడం జరిగింది హైదరాబాదులోని మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాంపల్లి జడ్పిటిసి ఏవి రెడ్డి గారు సంజీవను. పరామర్శించి. ధైర్యం కల్పించారు అనంతరం డాక్టర్లతో మాట్లాడి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.వారి వెంట జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కంచర్ల విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేత




యాదాద్రి భువనగిరి జిల్లా/ భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ మరియు శివ సాయి ప్రైవేటు ఐటిఐ లలో విద్యను అభ్యసించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం ఐటిఐ జిల్లా కన్వీనర్ ,ఆలేరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బీర్లా హరికృష్ణ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం నిర్వహించినటువంటి జేఎల్ఎం అర్హత పోటీలలో 70 మంది విద్యార్థులు సెలెక్ట్ కావడం చాలా గొప్ప విషయమని యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఏ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ యొక్క ఘనత సాధించలేదని ఈ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఉద్యోగం పొందడం చాలా గొప్ప విషయమని అన్నారు ఈ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కూడా ప్రభుత్వం మరియు ప్రైవేటు కంపెనీలు కల్పిస్తున్నటువంటి ఉద్యోగ అవకాశాలలో సీనియర్ల మాదిరిగా ఉద్యోగ అవకాశాలు పొంది తల్లిదండ్రులకు,యాజమాన్యానికి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ ల కరస్పాండెంట్స్ కట్టా మోహన్ రెడ్డి ,వారాల వైశాఖ రెడ్డి అధ్యాపకులు నాగరాజు, భాస్కర్, సుందర్, అనిల్ అరుణ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# టిల్లు స్క్వేర్'.. ఆ విషయంలో వాళ్లు నిరాశకు గురయ్యారు

నేహా శెట్టి



హైదరాబాద్: 'డీజే టిల్లు' తో రాధికగా తెలుగువారికి సుపరిచితురాలయ్యారు నటి నేహాశెట్టి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. టిల్లు స్క్వేర్' లో నటించకపోవడంపై స్పందించారు."రాధికతో నాకు మంచి గుర్తింపు లభించింది. 'టిల్లు స్క్వేర్'లో నేను నటించకపోవడానికి ప్రత్యేక కారణం అంటూ ఏమీ లేదు.

సీక్వెల్ విషయంలో మేకర్స్ మొదటి నుంచి పూర్తి స్పష్టతతో ఉన్నారు. 'డీజే టిల్లు'కు కొనసాగింపుగా ఇది తెరకెక్కడం లేదు. ఆ కథకు ఇప్పుడు రానున్న కథకు ఎలాంటి సంబంధం లేదు. అందుకే నేను ఈ సినిమాలో భాగం కాలేదు. 'టిల్లు స్క్వేర్'లో నేను భాగం కాకపోవడంపై కొంత మంది అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. 'మీరు ఎందుకు నటించడం లేదు?', 'ఆఫీస్‌కు వెళ్లి ఒక్కసారి మాట్లాడండి', 'టిల్లును కలిసి ప్రశ్నించండి' అంటూ మెస్సేజ్‌లు కూడా పంపించారు" అని ఆమె చెప్పారు.అనంతరం ఆమె తన కెరీర్‌పై మాట్లాడుతూ.. "నాకు చిన్నప్పటి నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టాలనే ఆశ ఉండేది. మోడలింగ్ పూర్తైన వెంటనే పరిశ్రమలోకి అడుగుపెట్టా. 'మెహబూబా' తర్వాత కొంత గ్యాప్ తీసుకుని యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నా. '

డీజే టిల్లు' ఆఫర్ వచ్చినప్పుడు తప్పకుండా నాకు ఫేమ్ వస్తుందని నమ్మా. అదే జరిగింది. ఇక, సోషల్‌మీడియాలో వ్యక్తిగత విషయాలను పంచుకోవడం ఇష్టం ఉండదు" అని ఆమె తెలిపారు.

సిద్ధు జొన్నలగడ్డ - నేహాశెట్టి నటీనటులుగా గతేడాది విడుదలైన చిత్రం 'డీజే టిల్లు'. విమల్ కృష్ణ దర్శకుడు. బాక్సాఫీస్ వద్ద ఇది సూపర్‌హిట్ సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'టిల్లు స్క్వేర్' రూపుదిద్దుకుంటోంది. సిద్ధు హీరోగా మల్లిక్ రామ్ తెరకెక్కిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక.

# హీరోల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే ఆగిపోయిన సినిమాలు...



ఒక సినిమా తీయాలంటే ఆ సినిమా దర్శకుడు ఆ సినిమాని ఎలా తీయాలి, ఎవరితో తీయాలి అనేది ముందుగా నిర్ణయించుకోవాలి ఉంటుంది.అయితే ఒకసారి ఒక హీరోతో కమిట్ అయి ముందుకు దిగిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆ సినిమాను ఆ షూటింగ్ పూర్తి చేసి రిలీజ్ చేయాలి.

ఆ సినిమా హిట్ అవుతుందా, ఫ్లాప్ అవుతుందా అనే విషయం పక్కన పెడితే డైరెక్టర్ బాధ్యత ఏంటంటే షూటింగ్ సక్సెస్ఫుల్ గా పూర్తి చేసి రిలీజ్ చేయడం మాత్రమే.అయితే కొంతమంది డైరెక్టర్లు కొన్ని సినిమాలను స్టార్ట్ చేసిన తర్వాత హీరోలా నుంచి గానీ,ప్రొడ్యూసర్ల నుంచి గానీ ఎదుర్కొని ఇబ్బందుల వల్ల ఆ సినిమాలను మధ్యలోనే ఆపేసి ఇంకో హీరో తో చేస్తూ ఉంటారు.అలా ఓవర్ బడ్జెట్ వల్లగానీ హీరోల బిహేవియర్ వాళ్ల గానీ ఆగిపోయిన సినిమాలు ఏంటి అనేది మనం ఒకసారి తెలుసుకుందాం.

రామ్ చరణ్( హీరోగా మెరుపు అనే ఒక సినిమా స్టార్ట్ అయింది. మగధీర సినిమా తర్వాత రామ్ చరణ్ కాజల్ కాంబినేషన్ లో వచ్చే సినిమా ఇది... అయితే ఈ సినిమా మొదట అనుకున్నప్పుడు బడ్జెట్ చాలా తక్కువగా అనుకున్నారు కానీ అది రోజు రోజుకి పెరుగుతూ ఉండటంతో బడ్జెట్ ని కంట్రోల్ చేయలేక పోయారు. ఇక అప్పుడే రిలీజ్ అయిన ఆరెంజ్ సినిమా ఓవర్ బడ్జెట్ వల్ల ఫ్లాప్ అయిన విషయం తెలుసుకున్న చిరంజీవి మెరుపు సినిమాకి ఓవర్ బడ్జెట్ అవుతుంది అని చెప్పి ఆ సినిమాని మధ్యలోనే ఆపించేశారు అలా ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది. ప్రస్తుతం మంచు మనోజ్( హీరోగా చేయాల్సిన ఒక సినిమా ఆయన చేతుల మీదుగా ఆయనే మిస్ చేసుకున్నారు. ఆయన రోజు రోజుకి లేట్ చేయడం వల్ల ఆ సినిమా డైరెక్టర్ ఆయనతో వేగలేక మెగా హీరో అయినా వైష్ణవ్ తేజ్ తో ఆ సినిమాని తీస్తున్నారు ఆ సినిమానే ఆదికేశవ( .. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ లో బిజీగా ఉంది. తొందరలోనే ఆ సినిమా రిలీజ్ కి రెడీ అవుతుంది... ఇలా ఇండస్ట్రీలో ఉన్న కొన్ని సినిమాలు హీరోల బిహేవియర్ వల్ల గాని,ఓవర్ బడ్జెట్ వాళ్ల గానీ మధ్యలోనే ఆగిపోవాల్సి వచ్చింది

# సైమా ఈవెంట్ లో ఇస్మార్ట్ బ్యూటీ స్టన్నింగ్ లుక్



నిధి అగర్వాల్.. ఈ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ భామ మతి పోగొట్టే సొగసు తో యువతలో మంచి క్రేజ్ ను సొంతం చేసుకుంది. నాగ చైతన్య హీరో గా నటించిన సవ్యసాచి చిత్రంతో నిధి అగర్వాల్ టాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది.డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో నిధి అగర్వాల్ బ్లాక్ బస్టర్ అందుకుంది.ఇస్మార్ట్ శంకర్ భారీ వసూళ్లు రాబట్టిందంటే

నిధి అగర్వాల్, నభా నటేష్ అందాల ఆరబోత కూడా ఒక కారణం అని చెప్పొచ్చు.. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ని పూరి మరింత గ్లామర్ గా చూపించారు.నిధి అగర్వాల్ ప్రస్తుతం ఎంతో సెలెక్టివ్ గా సినిమాలని ఎంచుకుంటోంది. ఇస్మార్ట్ శంకర్ మూవీ తర్వాత నిధి అగర్వాల్ అశోక్ గల్లా సరసన హీరో చిత్రంలో నటించింది.అలాగే నిధి ఓ క్రేజీ ఆఫర్ ని అందుకుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ లో తెరకెక్కుతున్న హరిహర వీరమల్లు పీరియాడిక్ చిత్రంలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండబోతున్నట్లు సమాచారం. అయితే

ఈ సినిమా మొదలయి చాలా కాలం అవుతుంది.అయితే ఈ చిత్రం ఎప్పుడు రిలీజ్ అవుతుందో, షూటింగ్ ఎప్పుడు పూర్తి చేసుకుంటుందో తెలియని పరిస్థితి. ఈ చిత్రంలో నిధి పంచమి పాత్రలో నటిస్తోందని సమాచారం.. అప్పుడెప్పుడో నిధి అగర్వాల్ లుక్ ను చిత్ర యూనిట్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత నిధి పాత్ర గురించి ఎలాంటి అప్డేట్స్ అయితే లేవు.ఏది ఏమైనా నిధి అగర్వాల్ ఈ చిత్రంపై బాగా ఆశలు పెట్టుకుంది.హరిహర వీరమల్లు చిత్రం పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతోంది.



# ఉత్తమ నటిగా శ్రీలీల

ఉత్తమ సినిమా 'సీతారామం'..

ఉత్తమ సంగీత దర్శకుడిగా ఎంఎం కీరవాణి

సైమా అవార్డ్స్ 2023 అందజేత

ప్రతిష్టాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2023 వేడుకలు దుబాయ్ లో ఘనంగా జరిగాయి. దక్షిణాది సినీ పరిశ్రమలో సూపర్ హిట్ అయిన లు.. ఉత్తమ నటన కనబర్చిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు గౌరవంగా ఈ అవార్డ్స్ ఇస్తుంటారు. తాజాగా ఈ అవార్డ్స్ వేడుక 11వ వసంతంలోకి అడుగుపెట్టింది. సెప్టెంబర్ 15న మొదటి రోజు తెలుగు, కన్నడ లకు సంబంధించిన అవార్డ్స్ వేడుక పుర్తయ్యింది. ఇక ఈరోజు (సెప్టెంబర్ 16న) తమిళ్, మలయాళం ఇండస్ట్రీలోని లు జరుగుతాయి. ఈవేడుకలలో ఆర్ఆర్ఆర్ చిత్రానికిగానూ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు ఎన్టీఆర్. అలాగే ధమాకా చిత్రానికి గానూ ఉత్తమ నటిగా శ్రీలీల అవార్డ్ సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడిగా ఎన్టీఆర్, అడివి శేష్, దుల్కర్ సల్మాన్, నిఖిల్, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ చరణ్ పోటీ పడ్డారు. ఇందులో తారక్ బెస్ట్ యాక్టర్ అవార్డ్ అందుకున్నారు. ఇక ఉత్తమ నటి కేటగిరిలో మృణాల్ ఠాకూర్, మీనాక్షి చౌదరి, సమంత, నిత్యామీనన్, నేహాశెట్టి, శ్రీలీల పోటీ పడగా.. ధమాకా చిత్రానికి గానూ ఉత్తమ నటిగా అవార్డ్ అందుకుంది శ్రీలీల. అలాగే ఉత్తమ సంగీత దర్శకుడిగా ఎంఎం కీరవాణి అవార్డ్ అందుకోగా.. బెస్ట్ సింగర్ గా రామ్ మిర్యాల (డీజే టిల్లు చిత్రానికి) అవార్డ్ అందుకున్నారు. సౌత్ నుంచి పలువురు సినీ సెలబ్రేటీస్ ఈ ఈవెంట్ లో పాల్గొన్నారు.గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్, రానా, శ్రీలీల, శృతి హాసన్, మీనాక్షి చౌదరి లాంటి టాప్ సెలబ్రేటీస్ సైమా ఈవెంట్ లో పాల్గొని ఎంతగానో సందడి చేశారు.ప్రతిష్టాత్మకంగా సాగే ఈ అవార్డ్స్ వేడుకలో చాలా మంది స్టార్ హీరోలు మరియు హీరోయిన్లు అవార్డులను గెలుచుకున్నారు. ఉత్తమ నటుడు ఎవరు, నటి ఎవరు, ఉత్తమ దర్శకుడు ఎవరు.. ఇలా పలు విభాగాల్లో విజేతలు ఎవరో తెలుసుకునేందుకు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసారు.అయితే ఉత్తమ నటుడు అవార్డు ఎవరికి దక్కబోతోంది అనే విషయం పై అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూసారు..ఉత్తమ నటుడి విభాగంలో అడివి శేష్- మేజర్, దుల్కర్ సల్మాన్ %--% సీతారామన్, నిఖిల్ %--% కార్తికేయ2 , సిద్ధూ జొన్నలగడ్డ %--% డీజే టిల్లు చిత్రాల నుంచి పోటీ పడగా ఆర్ఆర్ఆర్ నుంచి ఎన్టీఆర్, రాంచరణ్ కూడా పోటీలో నిలిచారు.అయితే తుది విజేతగా గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ నిలవడం జరిగింది.దీనితో ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా సైమా అవార్డ్స్ 2023 లో విజేతగా నిలిచాడు. ఎన్టీఆర్ అభిమానులంతా సోషల్ మీడియాలో ఈ విషయాన్నీ ఎంతో వైరల్ చేస్తున్నారు. దాదాపు ఏడేళ్ల తరువాత ఎన్టీఆర్ ఈ అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ నటిగా యంగ్ బ్యూటీ శ్రీలీల ఈ అవార్డు ను కైవసం చేసుకున్నారు.రవితేజ నటించిన ధమాకా చిత్రంలో హీరోయిన్ గా తన అద్భుతమైన పెర్ఫార్మన్స్ కు ఆమె ఈ అవార్డు దక్కించుకుంది. అదేవిధంగా సైమా అవార్డ్స్ 2023లో అవార్డ్స్ అందుకున్న విజేతల వివరాలు ఇలా వున్నాయి.సీతారామం సినిమాకు ఉత్తమ చిత్రం గా అవార్డు దక్కింది. అలాగే దర్శక ధీరుడు రాజమౌళి కి ఆర్ఆర్ఆర్ చిత్రానికి గాను ఉత్తమ దర్శకుడిగా అవార్డు వచ్చింది. అలాగే స్టార్ హీరో రానా కు భీమ్లా నాయక్ చిత్రానికి గాను ఉత్తమ సహాయ నటుడుగా అవార్డు లభించింది. అలాగే రీసెంట్ గా ఆస్కార్ అవార్డ్స్ అందుకున్న కీరవాణి, చంద్రబోస్ ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ గీత రచయిత గా ఆర్ఆర్ ఆర్ చిత్రానికి గాను అవార్డ్స్ అందుకున్నారు.ఉత్తమ సినిమాటోగ్రఫీ కేటగిరి లో సెంథిల్ కుమార్ (%===%)అవార్డు అందుకున్నారు. అలాగేఉత్తమ పరిచయ నటి గా మృణాల్ ఠాకూర్ సీతారామం సినిమాకు గాను అవార్డు అందుకుంది. అలాగే ఉత్తమ విలన్ గా సుహాస్ హిట్ 2 చిత్రానికి గాను అవార్డ్ అందుకున్నారు

2023 అవార్డ్స్ విజేతల వివరాలు..

ఉత్తమ చిత్రం: సీతారామం

ఉత్తమ నటుడు: ఎన్టీఆర్ (ఆర్ఆర్ఆర్)

ఉత్తమ నటి: శ్రీలీల (ధమాకా)

ఉత్తమ సహాయ నటి: సంగీత (మసూద)

ఉత్తమ సహాయ నటుడు: రానా (భీమ్లా నాయక్)

ఉత్తమ విలన్: సుహాస్ (హిట్2)

ఉత్తమ దర్శకుడు: ఎస్.ఎస్.రాజమౌళి (ఆర్ఆర్ఆర్)

ఉత్తమ పరిచయ నటి: మృణాల్ ఠాకూర్ (సీతారామం)

ఉత్తమ సంగీత దర్శకుడు: ఎం.ఎం.కీరవాణి (ఆర్ఆర్ఆర్)

ఉత్తమ నేపథ్య గాయకుడు: రామ్ మిర్యాల (డీజే టిల్లు)

ఉత్తమ పరిచయ దర్శకుడు: మల్లిడి వశిష్ట (బింబిసార)

సెన్సేషన్ఆఫ్ ది ఇయర్ : నిఖిల్, కార్తికేయ2

ఉత్తమ నటుడు (క్రిటిక్స్): అడవి శేష్ (మేజర్)

ఉత్తమ నటి (క్రిటిక్స్): మృణాల్ ఠాకూర్ (సీతారామం)

ఉత్తమ గేయ రచయిత: చంద్రబోస్ (నాటు నాటు సాంగ్)

ఉత్తమ టోగ్రఫీ: కె.కె.సెంథిల్ కుమార్ (ఆర్ఆర్ఆర్)

ఉత్తమ హాస్య నటుడు: శ్రీనివాస్‌రెడ్డి (కార్తికేయ2)

ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్: సింగర్ మంగ్లీ (జింతక్ సాంగ్)

ఫ్లిప్‌కార్ట్ ఫ్యాషన్ యూత్ ఐకాన్: శ్రుతి హాసన్

ఉత్తమ నూతన నిర్మాతలు : శరత్, అనురాగ్ (మేజర్)

ప్రామిసింగ్ న్యూకమ్ యాక్టర్: బెల్లంకొండ గణేష్